విలేకరులు కావలెను
పెన్ సత్తా తెలుగు దినపత్రిక
ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టె వారికే ప్రాధాన్యత.
ఫోన్ నెం : 9885315759

RNI:APTEL/2023/87729
ప్రశ్నించడం అందరి హక్కు..
# పెన్ సత్తా
PEN SATTA Telugu Daily



సంపుటి : 4 | సంచిక :60 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | గురువారం 23 జూలై 2026 | పేజీలు : 08 | వెల : 03
Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool



## విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్నారు

- ప్రతిపక్షాలపై రాజ్‌నాథ్ సింగ్ ఫైర్
- యువతను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారన్న రక్షణ మంత్రి
- యువతకు అన్యాయం జరగనివ్వబోమని రాజ్‌నాథ్ భరోసా
- విద్యార్థులు, యువత సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉందని హామీ
- చర్చ జరగాల్సిన వేదిక పార్లమెంటేనని వ్యాఖ్య
- ప్రతిపక్షాలు తమ అభిప్రాయాలను వీధుల్లో కాకుండా సభలో వెల్లడించాలని హితవు

# ఆరు వారాల గరిష్ఠానికి ముడి చమురు

- 95 డాలర్లు దాటిన బ్రెంట్ క్రూడ్
- అంతర్జాతీయ ఉద్రిక్తతలు, సరఫరా ఆందోళనలే కారణం
- ద్రవ్యోల్బణం, రవాణా ఖర్చులపై ప్రభావం చూపే అవకాశం
- ఒపెక్ దేశాల నిర్ణయాలపై ఆధారపడనున్న మార్కెట్ గమనం



## నీట్‌పై చర్చకు సిద్ధం



- రాజకీయ ప్రయోజనాల కోసం విద్యార్థుల భవిష్యత్‌తో ఆడుకోవద్దు
- గతంలో కాంగ్రెస్, యూపీఏ హయాంలో ఎన్నో రాష్ట్రాల్లో పేపర్లు లీక్ జరిగాయన్న నడ్డా
- బంగాల్, కర్ణాటకలోనూ ప్రశ్నపత్రాలు లీక్ అయ్యాయని వ్యాఖ్య

### భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవానికి

# ప్రధాని మోదీకి ఆహ్వానం

- భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవానికి రావాలని ప్రధాని మోదీకి ఆహ్వానం
- దిల్లీలో ప్రధాని మోదీతో సమావేశమైన సీఎం చంద్రబాబు
- భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవానికి రావాలని ప్రధానిని ఆహ్వానం
- ఆగస్టు 1న ప్రారంభోత్సవానికి వస్తానని చంద్రబాబు బృందానికి చెప్పిన ప్రధాని



**అమరావతి**

సీఎం చంద్రబాబు దిల్లీలో బిజీబిజీగా గడుపుతున్నారు. ప్రధాని మోదీ సహా పలువురు కేంద్రమంత్రులతో భేటీ అయ్యారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవానికి రావాలని ప్రధానికి సీఎం ఆహ్వానం పలికారు. రాష్ట్రానికి సంబంధించిన వివిధ సమస్యలపై కేంద్రమంత్రులతో చర్చించారు. గోదావరి - కావేరి అనుసంధానంపై రాష్ట్రాలతో చర్చించాలని సీఎం కోరగా కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ సానుకూలంగా స్పందించారు. ఆగస్టు 1న జరగనున్న ప్రారంభోత్సవ కార్యక్రమానికి వస్తానని ప్రధాని చెప్పినట్లు సమాచారం. ఈ క్రమంలో విజయనగరం వివరాలు 2లో..

# మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు అరెస్ట్

- వైఎస్సార్సీపీ శ్రేణుల ఆందోళన
- శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని నివాసంలో సీదిరి అప్పలరాజు అరెస్టు
- కుమారుడు చేసిన యాక్సిడెంట్ కేసును తప్పుదోవ పట్టించారని అభియోగం
- అసలు నిందితుడైన కొడుకును తప్పించి, మరొకరిని బలిచేసిన వైనం



**అమరావతి**

వైఎస్సార్సీపీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజును పోలీసులు అరెస్టు చేశారు. శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని ఆయన నివాసానికి వెళ్లిన పోలీసులు అప్పలరాజును అదుపులోకి తీసుకున్నారు. సీదిరి అరెస్ట్ విషయం తెలుసుకున్న వైఎస్సార్సీపీ కార్యకర్తలు, ఆయన అనుచరులు భారీ సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. పోలీసుల చర్యను వ్యతిరేకిస్తూ ఆందోళనకు దిగడంతో ఆయన ఇంటి వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇటీవల సీదిరి అప్పలరాజు వివరాలు 2లో..



### 22-ఏ నిబంధన సరళీకృతం చేస్తూ

# కొత్త జీవో

- 5 రకాల భూములకు విముక్తి: మంత్రి అనగాని
- వెబ్‌ల్యాండ్‌లో అన్ని వివరాలు పొందుపరుస్తామన్న మంత్రి అనగాని
- పట్టా భూములు ఎట్టి పరిస్థితుల్లోనూ 22-ఏలో ఉండేందుకు వీల్లేదని స్పష్టం
- ఏపీఎస్ఎఫ్‌సీ ఉన్న భూములనూ 22-ఏ నుంచి తొలగిస్తున్నట్లు పేర్కొన్న అనగాని

**అమరావతి**

వైఎస్సార్సీపీ హయాంలో పొరపాటున లేదా అక్రమంగా 22ఏ జాబితాలో చేర్చిన 5 రకాల భూములకు విముక్తి కల్పించామని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. 22ఏ నిబంధన సరళీకృతం చేస్తూ కొత్త జీవో నేటి నుంచి అమలు చేస్తున్నట్లు చెప్పారు. 22ఏ నిర్వహణ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజీ పరిధిలో ఉంటుందని స్పష్టం చేశారు. వివరాలు 2లో..

### తాగునీటి సమస్య రాకుండా

# ముందస్తు చర్యలు



- ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితుల కారణంగా రాష్ట్రంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఆదేశం
- "తాగు నీటి సమస్యతో ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్న పల్నాడు, ప్రకాశం ప్రాంతాల ప్రజలకు ఈ ప్రాజెక్టులు జీవనాధారం
- నిర్ణీత గడువులోపు ఈ రెండు ప్రాజెక్టులను పూర్తి చేసి, లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి ఇంటికీ తాగు నీటి సౌకర్యం అందుబాటులోకి తీసుకురావాలి

**అమరావతి**

ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితుల కారణంగా రాష్ట్రంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అధికారులను ఆదేశించారు. తాగునీటి సమస్య తీవ్రంగా ఉండే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జల్ జీవన్ మిషన్, అమరజీవి జలధార పథకంలో భాగంగా పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో చేపట్టిన మెగా వాటర్ గ్రిడ్ పథకాల పనులు నిర్ణీత గడువులోపు పూర్తి కావాలని ఆదేశించారు. మెగా వాటర్ గ్రిడ్ వివరాలు 2లో..



## 10 ఏళ్లలో 152 పేపర్ లీక్‌లు.. ఒక్కరికీ శిక్ష లేదు

- 7.5 కోట్ల విద్యార్థులు ప్రభావితమయ్యారని వ్యాఖ్య
- ఒక్క కేసులోనూ శిక్ష పడలేదని విమర్శ
- విద్యార్థుల డిమాండ్లు సమంజసమేనంటూ మద్దతు
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్
- ప్రధాని క్షమాపణ చెప్పాలని రాహుల్ పట్టు

# తాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు

-మొదటిపేజీ తరువాయి

పథకాల పనుల పురోగతిపై గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులతో పవన్ సమీక్షించారు. పనుల పురోగతిని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు వివరించారు. రూ. 1,290 కోట్ల అంచనా వ్యయంతో ప్రకాశం జిల్లాలోని ఏడు నియోజకవర్గాల పరిధిలో, 593 ఆవాసాలకు తాగునీరు అందించే లక్ష్యంతో ప్రారంభించిన ప్రకాశం మెగా వాటర్ గ్రిడ్ పథకానికి సంబంధించి ఇంటేక్ వెల్ నిర్మాణం పనులు 40 శాతానికి పైగా పూర్తయినట్లు అధికారులు తెలిపారు. 119 మిలియన్ లీటర్ల నీటి శుద్ధి ప్లాంట్ పనులు, సంపులు, గ్రౌండ్ లెవల్ బ్యాలెన్స్? రిజర్వాయర్ పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. పథకం కింద ఇప్పటి వరకు 53 కిలోమీటర్ల మేర పైపు లైన్ల నిర్మాణం పూర్తి చేసినట్టు వివరించారు. అలాగే రూ. 1,200 కోట్లతో చేపట్టిన పల్నాడు వాటర్ గ్రిడ్ పథకంలో 152 కిలోమీటర్ల మేర పైపు లైన్ పనులు పూర్తయినట్లు చెప్పారు.

గడువులోపు పూర్తవ్వాలి

ఇన్ టేక్ వెల్స్, రిజర్వాయర్లు, ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం పనులు కూడా పురోగతిలో ఉన్నట్టు తెలిపారు. ఇప్పటికే రూ. 95 కోట్లు విలువ చేసే పనులు పూర్తి చేసినట్టు తాగునీటి సరఫరా విభాగం అధికారులు వివరించారు. పవన్ కల్యాణ్ మాట్లాడుతూ "తాగు నీటి సమస్యతో ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్న పల్నాడు, ప్రకాశం ప్రాంతాల ప్రజలకు ఈ ప్రాజెక్టులు జీవనాధారం. నిర్ణీత గడువులోపు ఈ రెండు ప్రాజెక్టులను పూర్తి చేసి, లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి ఇంటికీ తాగు నీటి సౌకర్యం అందుబాటులోకి తీసుకురావాలి. గ్రామాల మధ్య పైపు లైన్ల నిర్మాణం, అటవీ అనుమతులు లాంటి సమస్యలు ఉంటే తక్షణం పరిష్కరించాలి. పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా నిర్మాణ కార్యకలాపాలను సాధ్యమైనంత వేగంగా చేయాలి" అని సూచించారు. ఆరోగ్యం పూర్తిగా కోలుకున్న తర్వాత పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తానని పవన్ తెలిపారు. జల్ జీవన్ మిషన్ పనుల్లో అలసత్వానికి తావివ్వొద్దని స్పష్టం చేశారు.



**పంచదార్ల కొండపై అక్రమ మైనింగ్.. సమగ్ర విచారణకు పవన్ ఆదేశం**

అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలంలోని పంచదార్ల కొండ రెవెన్యూ భూముల్లో అక్రమ మైనింగ్‌పై డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ విచారణకు ఆదేశించారు. ఈ వ్యవహారంపై అనకాపల్లి జిల్లా కలెక్టర్, కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో ఆయన మాట్లాడారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని కాలుష్య నియంత్రణ మండలి అధికారులను ఆదేశించారు. కలెక్టర్ ఇచ్చిన ప్రాథమిక నివేదికను పరిశీలించి.. తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. మైనింగ్ అనుమతులు పొందిన సంస్థ నిబంధనల ఉల్లంఘనకు పాల్పడినట్టు ప్రాథమిక ఆధారాలు ఉన్నందున జరిమానా విధించడంతో పాటు కఠిన చర్యలు తీసుకోవాలని పవన్ స్పష్టం చేశారు. పంచదార్ల కొండ దిగువన ఉన్న శ్రీఉమా ధర్మలింగేశ్వర స్వామి వారి ఆలయం, సహజ జలధారల ప్రాముఖ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సంరక్షణ చర్యలు చేపట్టాలని పవన్ సూచించారు. జలధారల రంగు మార్పుపై జాతీయ జలవిజ్ఞాన సంస్థ (చీ×ఎ) శాస్త్రవేత్తలను ఆహ్వానించాలన్నారు. జలధారల మూలాలను పరిశీలించి, సహజ ప్రవాహ సంరక్షణకు సంబంధించిన శాస్త్రీయ నివేదికలు తీసుకోవాలని చెప్పారు. నిబంధనలు ఉల్లంఘించిన సంస్థపై జరిమానాతోపాటు పర్యావరణ పునరుద్ధరణ బాధ్యత కూడా వేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పంచదార్ల కొండ పరిసరాలను నో మైనింగ్ జోన్‌గా ప్రకటించాలని రెవెన్యూ, మైనింగ్ శాఖలకు పవన్ సూచించారు. ఆ మైనింగ్ సంస్థకు ఇచ్చిన పర్యావరణ అనుమతులను తక్షణమే రద్దు చేయాలని ఆదేశించారు.

# 21 ఉద్యోగ సంఘాలతో మంత్రివర్గ ఉపసంఘం భేటీ

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన పలు అంశాలను సాధ్యమైనంత వరకు పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ప్రయత్నం చేస్తుందని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఉద్యోగ సంఘాలకు స్పష్టం చేశారు. రాష్ట్ర సచివాలయంలో 21 ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో ఆయన నేతృత్వంలోని మంత్రివర్గ ఉపసంఘం భేటీ అయ్యి, సుమారు ఐదు గంటల పాటు ఉద్యోగులు పలు అంశాలు అడిగి తెలుసుకున్నారు. 21 ఉద్యోగ సంఘాల నుంచి తెలుసుకున్న సమస్యలను క్రోడీకరించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని మంత్రి పయ్యావుల హామీ ఇచ్చారు. ప్రధానంగా వేతన సవరణ కమీషన్ ఏర్పాటు, ఐఆర్ ప్రకటన,పెండింగ్ డీఏలు, ఇతర పెండింగ్ బిల్లులు సకాలంలో చెల్లించాలనే డిమాండ్లు అన్ని ఉద్యోగ సంఘాల నుంచి వచ్చాయని వాటన్నిటినీ సీఎం దృష్టికి తీసుకువెళ్తామని మంత్రి పయ్యావుల తెలిపారు. అవి సానుకూలంగా పరిష్కారం అయ్యేలా ప్రయత్నం చేస్తామన్నారు. ఉద్యోగులు వేరు ప్రజా ప్రతినిధులు వేరు కాదని ఇరువురు కలిసి పని చేస్తేనే రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందన్నారు. ఉద్యోగులపై చేసే ఖర్చును ప్రభుత్వం భారంగా పరిగణించడం లేదని పెట్టుబడిగానే భావించడం జరుగుతోందని మంత్రి పయ్యావుల చెప్పారు. కమిటీని వెంటనే నియమించటం సహా ఐఆర్‌ను వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరినట్లు ఉద్యోగ సంఘాలు తెలిపాయి. తమ సమస్యలను మంత్రుల బృందానికి వివరించామని ఇప్పటివరకు ఐదు డీఏలు పెండింగ్ ఉన్నాయిని చెప్పామని సంఘం నేతలు వెల్లడించారు. పొరుగుసేవల సిబ్బందిని ప్రభుత్వ పథకాల్లో భాగస్వామ్యం చేయాలని ఆపివేసిన పదోన్నతులు వెంటనే అమలు చేయాలని కోరామని తెలిపారు.

**70 సమస్యలను మంత్రుల బృందానికి వివరించాం**

ఉద్యోగ సంఘాలతో మంత్రివర్గ ఉపసంఘం సమావేశం ముగిసిన అనంతరం సచివాలయ ఉద్యోగ సంఘం నేతలు మీడియాతో మాట్లాడారు. " సుహృద్భావ వాతావరణంలో చర్చలు జరిగాయి. పీఆర్‌సీ, ఐఆర్, పెండింగ్ డీఏలపై జీవోఎంకు వివరించాం. హెచ్‌వోడీ శాఖలన్నీ ఒకే టవర్‌లో ఉండేలా చూడాలని కోరాం. ఉద్యోగుల సమస్యలను



మంత్రుల బృందానికి వివరించాం. పీఆర్‌సీ కమిటీని వెంటనే నియమించాలని కోరాం. ఐఆర్‌ను వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరాం. ఇప్పటివరకు 5 డీఏలు పెండింగ్ ఉన్నాయిని చెప్పాం. ఉద్యోగులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని చెప్పాం. సరెండర్ లీవ్ బకాయిలు వెంటనే చెల్లించాలని కోరాం. మా డిమాండ్లపై రోడ్ మ్యాప్ ప్రకటించాలని కోరాం. ఆరోగ్య కార్డులపై ప్రభుత్వం ఇప్పటికీ స్పష్టత ఇవ్వడం లేదు. పొరుగుసేవల సిబ్బందిని ప్రభుత్వ పథకాల్లో భాగస్వామ్యం చేయాలి. పొరుగుసేవల సిబ్బంది వయోపరిమితిని 62 ఏళ్లకు పెంచాలి. ఆపివేసిన పదోన్నతులు వెంటనే అమలు చేయాలని, సీపీఎస్‌పైనా నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరాం. మాకున్న 70 సమస్యలను మంత్రుల బృందానికి వివరించాం. ఈ వారంలోనే సీఎంకు నివేదిక ఇస్తామని మంత్రులు చెప్పారు. ముఖ్యమైన డిమాండ్లపై వెంటనే నిర్ణయం తీసుకోవాలి. ఇప్పటికే ఆలస్యమైంది, ఇక జాప్యం చేయవద్దని కోరాం" అని సచివాలయ ఉద్యోగ సంఘం నేతలు మాట్లాడారు.

**4 వేల కొత్త బస్సులను ఆర్టీసీ ద్వారానే కొనుగోలు చేయాలి**

మరోవైపు ఉద్యోగుల డిమాండ్లపై మంత్రుల కమిటీకి ఆర్టీసీ ఐకాస మెమోరాండం ఇచ్చింది. మంత్రుల కమిటీ భేటీలో ఆర్టీసీ ఉద్యోగ సంఘాల ఐకాస కన్వీనర్లు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, " ఉద్యోగుల పెండింగ్ ఆర్థిక బకాయిలన్నింటినీ తక్షణమే చెల్లించాలి. వేతన సవరణ అంశాన్ని వెంటనే పరిష్కరించాలి. డీఏ బకాయిలు, ఇతర ఆర్థిక ప్రయోజనాలు విడుదల చేయాలి. రిటైర్డ్ ఉద్యోగుల గ్రాట్యుటీ, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలి. ఆర్టీసీలో ఖాళీ పోస్టులను శాశ్వత నియామకాల ద్వారా భర్తీ చేయాలి. 4 వేల కొత్త బస్సులను ఆర్టీసీ ద్వారానే కొనుగోలు చేయాలి. స్త్రీశక్తి పథకం కింద ప్రతి నెలా రూ.350 కోట్లు పూర్తిగా చెల్లించాలి. విద్యుత్ బస్సులను ప్రైవేట్ ఆపరేటర్లకు అప్పగించే విధానాన్ని రద్దు చేయాలి. సిబ్బందిపై పెరుగుతున్న దాడులు అరికట్టించేలా కఠిన చర్యలు తీసుకోవాలి. బదిలీలలో ఆర్టీసీ ఉద్యోగులకు బ్యాన్ లేకుండా పాత పద్దతిలోనే కొనసాగాలి. ప్రభుత్వ స్పందనను బట్టి ఈనెల 30న కార్యాచరణ ప్రకటిస్తాం" అని ఆర్టీసీ ఐకాస కన్వీనర్లు స్పష్టం చేశారు.

# 'మంగళగిరి అభివృద్ధి ఆగదు'

రాష్ట్రానికి బడ్జెట్ కొరత ఉన్నప్పటికీ మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధికి ఎట్టి పరిస్థితుల్లోనూ బ్రేక్ పడదని రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. పేదల సొంతింటి కలను సాకారం చేస్తూ, ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. మంగళగిరిలో నివసిస్తున్న పేదలకు 'మన ఇల్లు మన లోకేశ్' కార్యక్రమం ద్వారా వరుసగా రెండోరోజు శాశ్వత ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పేదలకు బట్టలు పెట్టి మరీ పసుపు, కుంకుమలతో ఈ పట్టాలను లబ్ధిదారులకు మంత్రి స్వయంగా అందజేశారు. అటవీ, కొండవాలు వాసులకు శాశ్వత హక్కు : మంగళగిరి నియోజకవర్గంలో దశాబ్దాలుగా కొండవాలు ప్రాంతాలు, అటవీ భూముల్లో నివసిస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వారికి శాశ్వత నివాస హక్కులు కల్పించే దిశగా మంత్రి లోకేశ్ చొరవ తీసుకున్నారు. మంగళగిరిలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'మన ఇల్లు మన లోకేశ్' కార్యక్రమంలో భాగంగా రెండోరోజు 3 వేల మంది పేదలకు ఇంటి పట్టాలను అందజేశారు. దశాబ్దాల తర్వాత తమకు శాశ్వత ఇంటి పట్టా అందుకోవడంతో పేదలు, మహిళల హర్షానికి అవధులు లేకుండా పోయాయి. లోకేశ్ చొరవతో తమ ఇబ్బందులు శాశ్వతంగా తొలగిపోతాయని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఇళ్ల పట్టాల పంపిణీ ప్రక్రియలో



అధికారులు, నాయకులు ఎంతో చిత్తశుద్ధితో పనిచేశారని మంత్రి లోకేశ్ ప్రశంసించారు. లబ్ధిదారుల ఎంపిక, కొలతలు వేయడం తదితర విషయాల్లో ఎక్కడా ఎలాంటి ఆరోపణలు లేకుండా పారదర్శకంగా వ్యవహరించామని స్పష్టం చేశారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లిన నాయకులు కనీసం ఒక గ్లాసు మంచినీళ్లు కూడా తాగకుండా, అవినీతికి తావులేకుండా ఈ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశారని గుర్తు చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకే, ఆడపడుచులకు బట్టలు పెట్టి గౌరవంగా పట్టాలు ఇస్తున్నామన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం బడ్జెట్ కొరత తీవ్రంగా ఉందని మంత్రి లోకేశ్ అన్నారు. అయినప్పటికీ మంగళగిరి అభివృద్ధి ఏమాత్రం ఆగదని భరోసా ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం అవసరమైతే సీఎం చంద్రబాబుతో సైతం గొడవ పడుతున్నానని ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వం వద్ద నిధులు లేకపోయినా, తనకు తెలిసిన మిత్రులు, కార్పొరేట్ కంపెనీల ప్రతినిధులను కోరి, వారి సీఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) నిధుల ద్వారా మంగళగిరిని అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. పట్టా తీసుకునేందుకు ఓ వృద్ధురాలు వేదిక వద్దకు రాగా, ఆమె పైకి ఎక్కలేకపోయారు. అది గమనించిన మంత్రి లోకేశ్ వెంటనే స్పందించారు. వేదిక పైనుంచి నేరుగా కిందకు దిగి, వృద్ధురాలి వద్దకే వెళ్లి స్వయంగా ఇంటి పట్టా అందజేశారు. ఆ వృద్ధురాలి ఆప్యాయంగా పలకరించి, ఆమె నుంచి ఆశీర్వాదం అందుకున్నారు. అలాగే, అక్కడికి వచ్చిన చిన్నపిల్లలతో మంత్రి లోకేశ్ ఎంతో సరదాగా గడిపారు. వారిని ఆటపట్టించారు. "కిందటి విడతలో 3000 ఇళ్ల పట్టాలు ఇచ్చాం. ఈరోజు రెండో విడత కింద ఇంకొక 3000 ఇంటి పట్టాలు మేం అందజేస్తున్నాం. పట్టాలు అందించే కార్యక్రమం చాలా కఠినమైంది. అధికారులు మీ గడప తొక్కారు. అధికారులే కాదు మా నాయకులు అందరూ కూడా వెళ్లమని చెప్పా. ఎందుకంటే మీకు కొన్ని అపోహలు ఉంటాయి. కొలతలు ఎందుకు వేస్తున్నారు, దీని వల్ల ఏమవుతుంది అని ఒక భయం కూడా ఉండొచ్చు. ఆ భయం పోగొట్టాలనే ఉద్దేశ్యంతో, వేదిక పైన ఉన్న నాయకులందరినీ అధికారులతో అనుసంధానమై మీ దగ్గరికి రమ్మన్నా.

## భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీకి ఆహ్వానం

-మొదటిపేజీ తరువాయి

ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడిని ప్రధాని పరిచయం చేసిన సీఎం ఈయనే స్థానిక ఎంపీ అని చెప్పారు. అప్పలనాయుడు తనకు తెలుసని ఆయన రోజూ సైకిల్‌పై పార్లమెంట్‌కు వస్తారని ప్రధాని చెప్పారు. తాజా రాజకీయ పరిస్థితులపైనా ప్రధాని, సీఎం మధ్య చర్చ జరిగినట్లు తెలుస్తోంది. గంగా, కావేరి నదుల అనుసంధానంపైనా మోదీ, చంద్రబాబు చర్చించినట్లు సమాచారం. సీఎంతో పాటు కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, శ్రీనివాసవర్మ, ఎంపీలు శ్రీకృష్ణదేవరాయలు, అప్పలనాయుడు ప్రదానిని కలిశారు.

**పోలవరం, జల్‌జీవన్ మిషన్‌పై చర్చ:**

కేంద్రమంత్రి సీఆర్.పాటిల్‌తోనూ చంద్రబాబు సమావేశమయ్యారు. పోలవరం, జల్‌జీవన్ మిషన్‌పై ఇరువురు చర్చించారు. పోలవరం సందర్శనకు రావాలని సీఎం పాటిల్‌ను కోరారు. ప్రాజెక్ట్ వర్క్ స్టాప్ ఆర్డర్‌ను పూర్తిగా ఎత్తివేసేలా చూడాలని సీఎం కోరారు. ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌లో ముంపు ప్రాంతాల సమస్యను పరిష్కరించాలని అన్నారు. పోలవరం - నల్లమల సాగర్ ప్రాజెక్ట్ ప్రతిపాదనల పురోగతిపై చర్చించారు. గోదావరి, కావేరి నదుల అనుసంధానంపైనా ఇరువురి మధ్య చర్చ జరిగింది. పోలవరం-బనకచర్ల వల్లే కావేరి అనుసంధానం ఆలోచన వచ్చిందని కేంద్ర అధికారులు చెప్పారు.

బనకచర్ల-కావేరి అనుసంధానంతో ఉపయోగం ఉంటుందని అన్నారు. సముద్రంలోకి వృథాగా పోయే నీటిని వాడుకోవడం మంచిదని సీఎం అన్నారు. గోదావరి నుంచి శ్రీశైలానికి తెస్తే మహారాష్ట్ర వాటా అడుగుతుందేమోనని అధికారులు అడగ్గా నీటిని అందరూ సమానంగా తీసుకుంటే నష్టం ఏముందని సీఎం అన్నారు. శ్రీశైలం నుంచి గ్రావిటీతోనే కావేరికి నీళ్లు చేరుకుంటాయని స్పష్టం చేశారు. గ్రావిటీతో చేరుకుంటే ఖర్చు కూడా బాగా తగ్గుతుందని పాటిల్ అన్నారు. శ్రీశైలం నుంచి కాకుంటే బనకచర్ల నుంచి అనుసంధానించడంపై చర్చించాలని సీఎం సూచించారు. అయితే శ్రీశైలం కంటే బనకచర్ల నుంచే తమకు సులువని జలశక్తి శాఖ అధికారులు బదులిచ్చారు. పోలవరం ప్రాజెక్టు త్వరలోనే పూర్తవుతుందన్న సీఎం గోదావరి-కావేరి అనుసంధానంలో భారం తగ్గుతుందని చెప్పారు.

**భాగస్వామ్య పక్షాలతో ప్రత్యేక భేటీ**

పోలవరం కాలువను శ్రీకాకుళం వరకు తీసుకెళ్లడాన్ని పరిశీలించాలని సీఎం సీఆర్ పాటిల్‌ను కోరారు. మహానది-వంశధార అనుసంధానంలో శ్రీకాకుళం ఉంటుందని కేంద్ర అధికారులు బదులిచ్చారు. గోదావరి-కావేరి అనుసంధానంపై మిగతా రాష్ట్రాలనూ ఒప్పించాలని సీఎం కోరారు. భాగస్వామ్య రాష్ట్రాల సీఎంలతో భేటీ ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్న పాటిల్ 3 వారాల్లోనే సమావేశం ఏర్పాటుకు ప్రయత్నం చేస్తామని చెప్పారు. సముద్రంలోకి నీరు వృథాగా పోవడం కంటే ఉపయోగించుకుంటే మంచిదన్న సీఎం ఈ అంశంపై జలశక్తి శాఖ ఆధ్వర్యంలో అన్ని రాష్ట్రాలు, భాగస్వామ్య పక్షాలతో ప్రత్యేక భేటీ ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్రాల ప్రయోజనాల కంటే దేశ ప్రయోజనాలే ముఖ్యమన్నారు. చంద్రబాబు చేసిన అన్ని రాష్ట్రాలతో భేటీ ప్రతిపాదనను పాటిల్ అంగీకరించారు. కేంద్రమంత్రులు పీయూష్ గోయల్, మనోహర్ లాల్ ఖట్టర్‌తోనూ సీఎం విడివిడిగా సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై పీయూష్ గోయల్‌కు వినతులు అందించారు. మనోహర్ లాల్ ఖట్టర్‌తో సీఎం భేటీలో రాష్ట్రమంత్రి కొండపల్లి శ్రీనివాస్ కూడా పాల్గొన్నారు.

## మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు అరెస్ట్

-మొదటిపేజీ తరువాయి

కుమారుడు ఆరవ్ వర్మ ద్విచక్ర వాహనం నడుపుతూ రోడ్డు ప్రమాదానికి గురి చేశాడు. ఆరవ్ వర్మ నడుపుతున్న బైక్ ఢీకొని దానయ్య అనే గొర్రెల కాపరి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఈ యాక్సిడెంట్ కేసులో తన కుమారుడిని రక్షించుకునేందుకు మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు తన పలుకుబడితో పెద్ద కుట్ర పన్నారు. పోలీసుల విచారణను పూర్తిగా తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు.

**కొడుకుకు బదులుగా మరొకరిని**

ఈ కేసు నుంచి ఆరవ్ వర్మను చాకచక్యంగా తప్పించారు. తన కొడుకుకు బదులుగా సిద్ధార్థ త్యాడి అనే మరో అమాయక యువకుడిని బలిపశువును చేశారు. యాక్సిడెంట్ చేసింది సిద్ధార్థ త్యాడి అని నమ్మించి, అతడిని జైలుకు పంపాలని చూశారు. అంతేకాకుండా, ప్రమాదానికి కారణమైన ద్విచక్ర వాహనాన్ని కూడా పోలీసులకు దొరకకుండా దాచేశారు. పోలీసులకు చిక్కకుండా నేరాన్ని కప్పిపుచ్చేందుకు సాక్ష్యాలను మాయం చేశారు.

**కటకటాల వెనక్కి**

మృతుడు దానయ్య కుటుంబాన్ని సైతం సీదిరి అప్పలరాజు ప్రలోభాలకు గురి చేశారు. డబ్బులు, ఉద్యోగం ఆశ చూపి కేసును మూసివేసేందుకు ప్రయత్నించారు. ఈ వ్యవహారం అంతా పోలీసుల దర్యాప్తులో బట్టబయలు కావడంతో పోలీసులు తీవ్రంగా పరిగణించారు. సాక్ష్యాధారాలు తారుమారు చేయడం, నేరాన్ని కప్పిపుచ్చే ప్రయత్నం చేయడం, బాధిత కుటుంబాన్ని ప్రలోభపెట్టడం వంటి అభియోగాలపై అప్పలరాజుపై కేసు నమోదు చేశారు. ఈ క్రమంలోనే ఆయనను అరెస్టు చేసి తీసుకెళ్లారు. కాగా, రోడ్డు ప్రమాదానికి కారణమైన సీదిరి కుమారుడు ఆరవ్ వర్మ ఇప్పటికే రిమాండ్‌లో ఉన్నాడు.

## 22-ఏ నిబంధన సరళీకృతం చేస్తూ కొత్త జీవో




-మొదటిపేజీ తరువాయి

రైతులు, సామాన్య ప్రజలు తమ భూములు విక్రయించడానికి, తనఖా పెట్టుకోవడానికి, బదిలీ చేసేందుకు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించడమే ప్రభుత్వ ఉద్దేశమని మంత్రి వెల్లడించారు. సీలింగ్ భూములు అన్యాక్రాంతం కాకుండా 22ూ నిబంధనలు ఉంటాయని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. '22ఏ నిర్వహణ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజీ పరిధిలో ఉంటుంది. వ్యవసాయ భూములకు వెబ్ ల్యాండ్ మాత్రమే ఉంటుంది. ఏ విధమైన మాన్యువల్ ఎంట్రీలు ఉండవు. గ్రామకంఠం, పట్టా భూములను నిషేధిత ఆస్తుల జాబితాలో చేర్చకూడదు. 18.06.1954 కంటే ముందు అసైన్ చేసిన అన్ని భూములు నిషేధిత ఆస్తుల జాబితా నుంచి తొలగిస్తున్నాం. కొత్త ఉత్తర్వులు జారీ అయిన 90రోజుల్లోపు సాఫ్ట్‌వేర్‌లో మార్పులు ఐజీఆర్ఎస్, సీసీఎల్ఏ చేయాలి. తన భూమి ప్రభుత్వ భూమి కాదని నిరూపించుకోవాల్సిన బాధ్యత పౌరులపైన, భూ యజమానులపైన ఉంది.'

**30 రోజుల గడువుతో నోటీసు**

దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. ఏ అధికారి చర్య కారణంగా భూ యజమాని హక్కులకు భంగం కలిగితే దానికి ఆ అధికారినే బాధ్యుడుగా భావించి తదుపరి చర్యలు తీసుకుంటారని తెలిపారు. 22ఎ జాబితాలో పెట్టాలని ప్రతిపాదించిన ప్రతి ఫైల్?కు సంబంధించిన సమాచారం, ఆ ఫైల్? ఎక్కడుంది, ఆ ఫైల్? పరిస్థితి ఏంటి అనేది తెలుసుకునే అవకాశం ప్రజలకు ఉండేలా పబ్లిక్? ఇన్?క్లూజన్? రిజిస్టర్?ను కూడా ఐజీఆర్ఎస్ నిర్వహిస్తుందని తెలిపారు. ఏదైనా భూమి వెనువెంటనే అన్యాక్రాంతం కాబోతుందనే సమాచారం ఉండి దానిని ఎమర్జెన్సీగా 22ఎ జాబితాలో పెట్టాలంటే 60 రోజుల్లోపే పూర్తి చేయాలని తెలిపారు. ఈ లోపు సంబంధిత పౌరుడికి 30 రోజుల గడువుతో నోటీసు ఇవ్వాలని స్పష్టం చేశారు. అరవై రోజుల్లోగా ఎమర్జేన్సీ కేటగిరి కింద 22ఎ జాబితాలో చేర్చలేకపోతే ఆ భూమి పట్టా భూమిగానే ఉండిపోతుందన్నారు.

# మ్యుటేషన్ దరఖాస్తులు నిర్ణీత గడువు లోగా పరిష్కరించాలి జిల్లా కలెక్టరు.

## రెవెన్యూ క్లినిక్ లో వచ్చిన అర్జీల పై క్షేత్ర స్థాయిలో విచారణ చేసి సత్వరమే పరిష్కరించాలి





**అనకాపల్లి, పెన్ సత్తా, జూలై 22 :** మ్యుటేషన్ దరఖాస్తులు ఎట్టి పరిస్థితుల్లోనూ బియాండ్ ఎస్ఎల్ఏ లో ఉండకుండా నిర్ణీత గడువు లోనే పరిష్కరించాలని డి.ఆర్వో, ఆర్డీఓలు, తహసీల్దార్లను జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం కలక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ, సర్వే భూమి రికార్డులు, పౌర సరఫరాల శాఖల పై మండల, డివిజన్ ల వారిగా గ్రామ వార్డు సచివాలయల సర్వీస్ లు, రెవెన్యూ క్లినిక్, మ్యుటేషన్లు, పి జి ఆర్ ఎస్ లలో వచ్చిన అర్జీల పై జాయింట్ కలెక్టర్ శౌర్యమాన్ పటేల్ తో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు ప్రతి రోజు క్షేత్ర స్థాయిలో మానిటరింగ్ చేసి, రెవెన్యూ సేవలలో ఆలస్యం లేకుండా ప్రజలకు త్వరితగతిన సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ భూములను పరి రక్షిస్తూ, ఆక్రమణలను నివారించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో వివాదరహిత భూ రికార్డులు, బాధ్యతాయుత రెవెన్యూ పరిపాలన కోసం అధికారులు మరింత చురుకుగా పనిచేయాలన్నారు. ఆన్లైన్ సేవలు, భూ వ్యాపింగ్, రికార్డులు అప్డేషన్, మ్యుటేషన్ దరఖాస్తులు వంటి సమస్యల పై కార్యాచరణ ప్రణాళిక తయారుచేసుకొని పరిష్కరించాలన్నారు. లోపాలు ఉన్న చోట వెంటనే సరిదిద్దాలని, నిర్ణీత సమయంలో నివేదికలు సమర్పించాలన్నారు. పిజిఆర్ఎస్, రెవిన్యూ క్లినిక్ లలో ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే విచారణ చేయాలన్నారు.

సమావేశంలో డి.ఆర్వో వై. సత్యనారాయణ రావు, ప్రత్యేక డిప్యుటీ కలెక్టర్లు కె.మనోరమ, అనిత, సుబ్బలక్ష్మి, జిల్లా పౌర సరఫరాల అధికారి మూర్తి, అనకాపల్లి, నర్సీపట్నం ఆర్డీఓలు షేక్ అయిషా, వి వి రమణ, ఎడి సర్వే గోపాలరాజా, అన్ని మండలాల తహసీల్దార్లు, సర్వేయర్లు, కలక్టరేట్ మేజిస్ట్రియల్, కో ఆర్డినేషన్, భూ వ్యవహారాల పర్యవేక్షకులు, తదితరులు పాల్గొన్నారు.

# రామావతారంలో దర్శనమిచ్చిన జగన్నాథ స్వామి

**అనకాపల్లి, పెన్ సత్తా, జులై 23:** గవరపాలెం అగ్గిమర్రిచెట్టు వద్ద కొలువైన సుభద్ర, బలభద్ర సమేత జగన్నాథ స్వామి రథయాత్ర మహోత్సవంలో భాగంగా గూడ్స్ రోడ్ వద్ద ఉన్న ఇంద్రజ్యుమమ్మ హాలు వద్ద కొలువైన సుభద్ర, బరభద్ర, జగన్నాథ స్వామి బుధవారం భక్తులకు రామావతారంలో దర్శనమిచ్చారు. ఈరోజు అన్న సమారాధన దాత ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వర రావు. ఆలయ మండపంలో చాముండేశ్వరి మహిళా సంఘం పారాయణం, వకుళమాత కోలాట సంస్థ జానపద నృత్యం, భక్తులు అంతగా నాకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమం ఆలయ చైర్మన్ దాడి బుజ్జి, ఆలయ కార్య నిర్వహణ అధికారి కె చంద్రతేజ, ఆలయ కమిటీ ధర్మకర్తలు బుద్ధ ఆదిలక్ష్మి, యల్లబిల్లి ధనలక్ష్మి, కాంద్రేగుల మహాలక్ష్మి, పేకేటి తులసి, భుగాతా కోటేశ్వరరావు, యండపల్లి చంద్రశేఖర్, మంగళపల్లి వివి సుబ్రహ్మణ్యం, బోడ్డేడ వెంకట చలపతిరావు, తదితరులు పాల్గొన్నారు.



# వైసిపి డైవర్షన్ పాలిటిక్స్ ని ఖండిస్తున్నాం-టిడిపి నాయకులు



**ధర్మవరశీ,జూలై 22 (పెన్ సత్తా)**వైసిపి డైవర్షన్ పాలిటిక్స్ ను టిడిపి నాయకులు తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా వారు నియోజకవర్గ టిడిపి నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ,గడచిన ఐదేళ్లలో వైసీపీ పాలనలో చేనేత రంగాన్ని పూర్తి స్థాయిలో విస్మరించి,ప్రతినెల చేనేతలకు అందించే ముడిపట్టు రాయితీని ఎత్తివేసి అర్హులైన చేనేతలను పక్కనపెట్టి అనర్హులైన వైసీపీ కార్యకర్తలకు ఏడాదికి 24 వేల రూపాయలు ఖాతాలో జమ చేసి చేనేతలను విస్మరించింది మీరు కాదా అనే తెదేపా నాయకులు వైసిపిని ప్రశ్నించారు.గత వైసిపి ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని 10 లక్షల కోట్ల అప్పులపాల చేసి రాష్ట్ర భవిష్యత్తును సర్వనాశనం చేసి ఇప్పుడు డైవర్షన్ పాలిటిక్స్ కు తెరతీయడం దుర్మార్గమని తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్రస్థాయిలో వైసీపీపై మండిపడ్డారు.ప్రస్తుత ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ధర్మవరం నియోజకవర్గంలో చేనేత రంగాన్ని పూర్తిస్థాయిలో పటిష్ట పరచాలని ఉద్దేశంతో 35 కోట్ల వ్యయంతో మెగా చేనేత క్లస్టర్ ను ధర్మవరం పట్టణానికి తెచ్చామని, అదేవిధంగా మెగా క్లస్టర్ ద్వారా నియోజకవర్గంలో పదివేల మంది చేనేత,మరియు అనుబంధ రంగాలకు సంబంధించిన వారికి ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా ఉపాధి లభించబోతుందని ఈ విషయాన్ని వైసిపి నాయకులు గ్రహించాలని తెదేపా నాయకులు అన్నారు. జూలై 23న జరగనున్న రాష్ట్రమంత్రివర్గ సమావేశంలో ఆగస్టు 7వ తేదీన చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని "నేతన్న భరోసా" పథకం అమలు పై మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిర్ణయం తీసుకుంటున్నారని తెదేపా నాయకులు తెలియజేశారు. అర్హులైన చేనేత చేనేత అనుబంధ సంఘాల వారికి కూడా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి చేనేత కార్మికుడి ఖాతాలో ప్రతి ఏటా 25 వేల రూపాయలు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం జమ చేయబోతుందని తెలిపారు.ఈ విషయం తెలుసుకున్న ధర్మవరం వైసీపీ నాయకులు చేనేత కార్మికుల్ని తప్పుదారి పట్టిస్తూ ధర్నాలు ర్యాలీల పేరుతో కార్మికులను మభ్య పెట్టే ప్రయత్నం చేయాలని చూస్తున్నారని ఈ చర్యలను తీవ్రస్థాయిలో ఖండిస్తున్నామని గర్హిస్తున్నామని తెదేపా నాయకులు తెలియజేశారు.గత వైసిపి ప్రభుత్వ హయాంలో 'అమ్మ ఒడి' ద్వారా వైసీపీ ప్రభుత్వం 6,595 వేల కోట్లు లబ్ధిదారులకు అందజేస్తే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం 'తల్లికి వందనం'పథకం ద్వారా 10,120 వేలకోట్లు విద్యార్థుల తల్లిదండ్రులకు అందజేస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ మండల కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జిలు, తెలుగుదేశంపార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ధర్మవరం నూతన ఆర్డీవో గా రాంభూపాల్ రెడ్డి నియామకం

**ధర్మవరం,జూలై 22 (పెన్ సత్తా)**గత కొన్ని నెలలుగా మంత్రి నియోజకవర్గం లో ఆర్డిఓ గా ఇంచార్జ్ వ్యవస్థ కొనసాగుతోంది. రైతులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.దీంతో ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఆరు ఆర్డిఓ పోస్టులను నియమించింది. ఇందులో భాగంగా నంద్యాలలో ఎస్సార్ బీసీలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్న ఓ.రాంభూపాల్ రెడ్డి ని ధర్మవరం ఆర్డీవో గా బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.మరో రెండు రోజుల్లో పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారని అధికార వర్గాలు తెలుపుతున్నాయి. ఆర్డీవో మహేష్ బదిలీగా వెళ్లిన తర్వాత రామసుబ్బయ్య, సూర్యనారాయణ రెడ్డి,కళావతి,సువర్ణ ఇంచార్జ్ ఆర్డీవోలుగా వ్యవహరించారు. ఇంచార్జ్ ఆర్ డి వో గా ఉన్నవారిలో పరిపాలన విభాగం ఇబ్బందుల్లో కొన్ని నెలలు ఉండడంతో, ఎట్టకేలకు శాశ్వత ఆర్డీవోను నియమించడం పట్ల అటు రైతులు, ప్రజలు,రాజకీయ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ధర్మవరం నియోజకవర్గంలో కొన్ని ప్రభుత్వ విభాగాలలో ఇప్పటికీ కూడా ఇంచార్జ్ వ్యవస్థ కొనసాగుతోంది. ప్రభుత్వం కూడా వీటిపై దృష్టి పెట్టి వెంటనే శాశ్వత అధికారులను నియమించితే ప్రజలకు న్యాయం జరిగే అవకాశం ఉందని పలువురు విద్యావేత్తలు తెలుపుతున్నారు.



# భూ నిర్వాసితుల ఆందోళన - న్యాయం చేయాలని డిమాండ్.

- 40 కుటుంబాలకు అన్యాయం.
- పరిహారం, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని గ్రామస్తుల ఆగ్రహం.



**రాంబిల్లి, పెన్ సత్తా, జులై 22:** రాంబిల్లి మండలం విజయరామ అగ్రహారం గ్రామంలో భూ నిర్వాసితులు బుదవారం ఆందోళన చేపట్టారు. భూ సేకరణ చట్టం ప్రకారం ప్రభుత్వం తమ ఇళ్లు, పంట భూములు తీసుకుందని, అయితే సరైన పరిహారం ఇవ్వలేదని గ్రామస్తులు ఆరోపించారు. గ్రామంలో మొత్తం 80 కుటుంబాలు ఉండగా, అందులో 40 కుటుంబాలకు మాత్రమే ఇళ్ల స్థలాలు కేటాయించారని, మిగిలిన 40 కుటుంబాలను పట్టించు కోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు వెంటనే పరిహారం చెల్లించి, ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. భూములు తీసుకున్నారు కానీ బతుకులు ఇవ్వలేదు, 40 కుటుంబాలు రోడ్డున పడ్డాయి అని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. భూ నిర్వాసితులకు న్యాయం జరిగే వరకు ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.

# తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి సమావేశం.



**పెందుర్తి, పెన్ సత్తా, జులై 22:** జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకులు నారా లోకేష్ ఆదేశాల మేరకు ప్రతి నెల నిర్వహించే క్యాలెండర్ సమావేశం నిర్వహించారు. బుధవారం పెందుర్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి సమావేశం నియోజకవర్గ ఇంచార్జ్, ఎపిఓఐఎల్ఎఫ్ఈడి చైర్మన్, మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జీ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించబడింది.

ఈ సమావేశంలో బూత్, యూనిట్, క్లస్టర్ కన్వీనర్లు, కో-కన్వీనర్లు, అనుబంధ సంఘాల నాయకులు, మాజీ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సమావేశంలో పార్టీ బలోపేతం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలు, ప్రజలతో మరింత మమేకం కావడం, రాబోయే పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయడం వంటి అంశాల పై విస్తృతంగా చర్చించి, నాయకులకు పలు దిశానిర్దేశాలు చేయడం జరిగింది.

# అమెరికాతో స్వచ్ఛ వాణిజ్య ఒప్పందంపై భారత ప్రభుత్వం సంతకం చేయరాదు

## రైతు సంఘం జిల్లా నాయకులు




**ధర్మవరం,జూలై 22 (పెన్ సత్తా)** అమెరికాతో స్వచ్ఛ వాణిజ్య ఒప్పందంపై భారత ప్రభుత్వం సంతకం చేయరాదని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను అంబేద్కర్ సర్కిల్ వద్ద దగ్ధం చేశారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జంగాలపల్లి పెద్దన్న మాట్లాడుతూ,భారత ప్రభుత్వం అమెరికాతో స్వచ్ఛ వాణిజ్యం ఒప్పందం పై ఈనెల 24వ తేదీ మన దేశం ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ ఈ ఒప్పందం పై సంతకాలు చేయడానికి సిద్ధంగా ఉన్నారు అని తెలిపారు.ఈ ఒప్పందం ద్వారా మన దేశ వ్యవసాయ రంగాన్ని నాశనం చేసే పద్ధతుల్లో ఒప్పందం ఉంది అని వారు దుయ్యబట్టారు.

ఇప్పటికీ భారతదేశం రైతులు అనేక ఇబ్బందులు కు గురవుతున్నారు అని,పొగాకు రైతులు పత్తి రైతులు మొక్కజొన్న రైతులు పాలు రైతులు ఇప్పటికీ గిట్టుబాటు ధర లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, మరి కొంతమంది ఇతర ప్రాంతాలకు వలసలు పోయి జీవిస్తున్నారు తెలిపారు.ఈ వాణిజ్యం ఒప్పందలో రద్దుచేసి రైతులకు మద్దతు ధర గ్యారెంటీ చట్టం చేసి రైతులకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసే రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు మారుతి, సిఐటి నాయకులు హెచ్ భాష, ఆదినారాయణ,
హరి, ఖాదర్ బాషా, రవి,నరసింహారెడ్డి, శ్రీరాములు,తిమ్మక్క, మహిళా రైతు తదితరులు పాల్గొన్నారు.

# నక్కపల్లిలో టీడీపీ నియోజకవర్గ స్థాయి సమావేశం





## 27 నుంచి 'ఇంటింటికీ టీడీపీ' కార్యక్రమం

**నక్కపల్లి,(పబ్లిక్ వ్యూ) జులై 22:**నక్కపల్లిలోని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత క్యాంపు కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ పాయకరావుపేట నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పాయకరావుపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన ముఖ్య నాయకులు హాజరయ్యారు. సమావేశంలో పార్టీ బలోపేతం, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధానం, రానున్న కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీ నుంచి 'ఇంటింటికీ టీడీపీ' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పాయకరావుపేట నియోజకవర్గంలోని పాల్మన్‌పేటలో రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ప్రారంభిస్తారని వెల్లడించారు. గత రెండు సంవత్సరాల కాలంలో ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు విస్తృతంగా వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. పార్టీ నిర్వహించే ప్రతి కార్యక్రమాన్ని 'మై టీడీపీ' యాప్‌లో తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని, కార్యక్రమం విజయవంతానికి ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎన్డీఏ ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలవుతున్నాయని పేర్కొన్నారు. అనంతరం పలు కీలక తీర్మానాలను ఆమోదించి పార్టీ రాష్ట్ర కార్యాలయానికి పంపారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాలకు చెందిన టిడిపి అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించిన పెందుర్తి ఇంచార్జ్ గండి బాబ్జి.



**పరవాడ జూలై 22 (పెన్ సత్తా)**జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువ నాయకులు మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ప్రతి నెల నిర్వహించే టిడిపి కార్యకర్తల సమావేశాన్ని బుధవారం పెందుర్తి టిడిపి కార్యాలయంలో నియోజకవర్గం పార్టీ ఇన్చార్జి గండి బాబ్జి నిర్వహించారు. ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు ఎలా తీసుకువెళ్లాలి, సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అందేలా ఎలా చూడాలి అనే విషయాలపై కార్యకర్తలు నాయకులతో చర్చించారు. పార్టీ అభివృద్ధికి తీసుకోవలసిన జాగ్రత్తలను సూచించారు. త్వరలో జరగబోయే జీవీఎంసీ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ విధంగా వ్యవహరించాలి అనే దానిపై దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో బూత్, యూనిట్, క్లస్టర్ కన్వీనర్లు, కో-కన్వీనర్లు, అనుబంధ సంఘాల నాయకులు, మాజీ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు , తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు వెంటనే వేతనాలు చెల్లించాలి



**నక్కపలిజూలై 22 (పెన్ సత్తా)** ఎస్.రాయవరం మండలం, ధర్మవరం అగ్రహారం గ్రామంలో ఉపాధి కూలీలకు గత ఆరు వారాలుగా ఉపాధి కూలీలకు వేతనాలు అందక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు.

కూలీల యొక్క ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకొని వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ బుధవారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. అప్పలరాజు కూలీలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు.

వ్యవసాయ పనులు ప్రారంభించే వరకూ కూలీలకు పనులు కల్పించాలని, రోజు వేతనం ఆరువందల రూపాయలు పెంచాలని డిమాండ్ చేశారు.

ఉపాధి పథకానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ కేటాయింపులు పెంచాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పి.సాయికుమార్,బి.దుర్గాప్రసాద్,కె.శేఖర్, ఎస్.పవన్ తదితరులు పాల్గొన్నారు

## ఉమ్మడి విశాఖ హెడ్ కానిస్టేబుల్స్ సమస్యల పరిష్కారం కోసం స్పీకర్ అయ్యన్నపాత్రుడికి వినతిపత్రం.



**జూలై 22 (పెన్ సత్తా)** ఉమ్మడి విశాఖపట్నం గ్రామీణ జిల్లాకు చెందిన హెడ్ కానిస్టేబుల్స్ (సివిల్) తమ దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోరుతూ ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి గౌరవనీయులు చింతకాయల అయ్యన్నపాత్రుడిని బుధవారం ఆయన క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా వారు తమ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని స్పీకర్‌కు అందజేశారు.?వినతిపత్రంలోని ప్రదానం గా ?జోనల్ కేడర్ పునరుద్ధరణ / కంటిన్యూస్ డిస్ట్రిక్ట్ కేడర్ ఉమ్మడి విశాఖపట్నం గ్రామీణ జిల్లా పునర్విభజన జరిగి అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు (ూూ=) జిల్లాలుగా ఏర్పడిననేపథ్యంలో హెడ్ కానిస్టేబుల్ (సివిల్) పోస్టులను తిరిగి జోనల్ కేడర్‌గా పునరుద్ధరించాలి. లేదా ప్రత్యామ్నాయంగా రాష్ట్రపతి ఉత్తర్వులు-2025లోని పారా 3(5) ప్రకారం అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాలను కలిపి 'కంటిన్యూస్ డిస్ట్రిక్ట్ కేడర్'గా ఏర్పాటు చేసి రెండు జిల్లాలకు బదిలీలు చేపట్టేలా ప్రభుత్వానికి సిఫారసు చేయాలని కోరారు.

?గిరిజనేతర ఉద్యోగులు ఎదుర్కొంటున్న చట్టపరమైన ఇబ్బందులు ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ ఏరియాస్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్ రెగ్యులేషన్, 1959 (1/1970 ఆక్ట్) ప్రకారం గిరిజనేతర ఉద్యోగులకు షెడ్యూల్డ్ ఏరియాల్లో స్థిరాస్తులు సంపాదించడంపై చట్టపరమైన పరిమితులు ఉన్నాయి. దీనివల్ల ఏజెన్సీ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న గిరిజనేతర ఉద్యోగులు అక్కడ శాశ్వత నివాసం ఏర్పాటు చేసుకోవడం, కుటుంబాలను స్థిరపరచడం కష్టసాధ్యంగా మారుతోంది. అంతేకాకుండా, వారి పిల్లలకు ఆ ప్రాంతానికి సంబంధించిన స్థానికత ప్రయోజనాలు లభించక భవిష్యత్తులో నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

?పదోన్నతులలో సమన్యాయం

బదిలీలు చేపట్టే సమయంలో బ్యాచ్ ప్రకారం 'రివర్స్ సీనియారిటీ'ని పరిగణనలోకి తీసుకోవడం ద్వారా పదోన్నతులలో అన్ని బ్యాచ్‌ల సిబ్బందికి సమన్యాయం జరుగుతుందని వారు స్పీకర్ దృష్టికి తీసుకెళ్లారు.?హెడ్ కానిస్టేబుల్స్ వివరించిన భౌగోళిక, చట్టపరమైన మరియు ఆచరణాత్మక ఇబ్బందులను సావధానంగా ఆలకించిన గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఉద్యోగుల సమస్యలను సానుకూలంగా పరిశీలిస్తామని వారికి హామీ ఇచ్చారు.

## మూడవ రోజు కొనసాగిన దస్తావేజు లేఖరుల పెన్డౌన్ సమ్మె.

పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యంతో చాలా సంస్థలు ఇబ్బంది పడుతున్నాయి.



**జూలై 22 (పెన్ సత్తా):**పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యంతో చాలా సంస్థలు ఇబ్బంది పడుతున్నాయని అందులో భాగంగానే రిజిస్ట్రేషన్ శాఖకు కూడా ఇబ్బందులు ఎదురవుతాయని సిఐటియు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు అన్నారు.జీవో నెంబర్ 396 కు వ్యతిరేకంగా చేస్తున్న దస్తావేజు లేఖరుల పెన్డౌన్ సమ్మె మూడవ రోజు కొనసాగింది. పెన్డౌన్స్ సమ్మెకు సిఐటియు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు, సిపిఎం మండల కార్యదర్శి రాజేష్ లు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరికాదని దీనివల్ల దస్తావేజు లేఖర్లతో పాటు ప్రజలు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను చాలా వాటిని ప్రైవేటు భాగస్వామ్యం కల్పించడంతో ప్రజల భద్రతకు ముప్పు ఏర్పడుతుందని రానున్న రోజుల్లో మరిన్ని ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు. తక్షణం జీవో నెంబర్ 396 ని రద్దు చేయాలని ద్వారా నష్టపోయిన లేఖర్లు వృత్తిని కాపాడాలని ప్రజలకు కూడా ఇబ్బందులు తప్పుతాయని ప్రభుత్వాన్ని కోరారు. తమ వృత్తి భద్రతను కాపాడాలి అంటూ నిరసన తెలియజేశారు. జీవో నెంబర్ 396 రద్దు చేయాలని , పి పి పి విధానాల్లో దస్తావేజులు రిజిస్ట్రేషన్ జరగడం వలన తమ వృత్తిని కోల్పోయి వీధిని పడే అవకాశం ఉందని , తక్షణం రద్దు చేసి లేఖర్ల జీవనోపాధిని కాపాడాలని వారు కోరారు. తమ విధులను బహిష్కరించి పెన్డౌన్ చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు కొంగరచిన కృష్ణమూర్తి, అధ్యక్షుడు దాతారం మురళీకృష్ణ, కార్యదర్శి బత్తుల శ్రీను, ఉపాధ్యక్షుడు ఎన్ వి రమణ, ట్రెజరర్ లోవరత్నం, సహాయ కార్యదర్శి డిఎంపి కుమార్, రాంబాబు, సూర్యనారాయణ, బొంతు రాజు, రమేషు ,గోవిందు, వరహాలు, శేఖర్, నూకరాజు, త్రినాధ్, ముద్ద బాబ్జి, నవీన్ ,హేమంత్, లక్ష్మి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర అవతారంలో దర్శనమిచ్చిన జగన్నాథుడు...



**చోడవరంజూలై 22 (పెన్ సత్తా)** :జగన్నాథ స్వామి వారి రథోత్సవంలో భాగంగా స్వామివారు పది రోజులపాటు దశావతారంలో భక్తులకు దర్శనం ఇస్తారు.దానిలో భాగంగా బుధవారం స్వామివారు శ్రీ వెంకటేశ్వర స్వామి అవతారం లో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు వెంకట జగన్నాధుని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## చరిత్రలో సరికొత్త అధ్యాయం: రూ.500 కోట్లతో తాగునీటి ప్రాజెక్టుకు జీవో జారీ.



**జూలై 22 (పెన్ సత్తా)** నియోజకవర్గ ప్రజల చిరకాల వాంఛ నెరవేరింది. నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా, మునుపెన్నడూ చూడని రీతిలో ఒకే ఒక్క తాగునీటి ప్రాజెక్టు కోసం ఏకంగా రూ. 500 కోట్ల భారీ అంచనా వ్యయంతో ప్రతి ఇంటికి తాగునీటిని అందించే బృహత్తర ప్రాజెక్టుకు ప్రభుత్వం పరిపాలనా పరమైన అనుమతులు మంజూరు చేసింది. ఇందుకు సంబంధించి ప్రభుత్వం జీ.ఓ.యస్.ఎం.ఎస్. నంబర్ 93 ను జారీ చేయడం చరిత్రాత్మకమని చెప్పవచ్చు.

స్పీకర్ అయ్యన్నపాత్రుడి ప్రత్యేక

దూరదృష్టి, అంకితభావం కలిగిన నాయకుడు, నియోజకవర్గ ప్రజల సంక్షేమమే శ్వాసగా భావించే అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రత్యేక చొరవ మరియు కృషితోనే ఈ కల సాకారమైంది. నర్సీపట్నం ప్రజల తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలనే బలమైన సంకల్పంతో ఆయన చేసిన నిరంతర ప్రయత్నాల ఫలితంగానే ఈ భారీ ప్రాజెక్టు నియోజకవర్గానికి సాధ్యపడింది. ప్రాజెక్టు విశేషాలు

ఈ మేరకు బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు వివరాలను వెల్లడించారు:

నిధులు - మార్గదర్శకాలు: కేంద్ర ప్రభుత్వ 'జల్ జీవన్ మిషన్' మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ తాగునీటి ప్రాజెక్టును చేపడుతున్నారు. గడువు నిర్దేశిత లక్ష్యం ప్రకారం ఈ ప్రాజెక్టును జూన్ 2028 నాటికి పూర్తి చేసేలా స్పష్టమైన కార్యాచరణను రూపొందించినట్లు ఆయన తెలిపారు. నాణ్యత పనులను అత్యంత నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేసి నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి మెరుగైన తాగునీటి సరఫరా అందించాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు స్పీకర్ పేర్కొన్నారు.

నర్సీపట్నం నియోజకవర్గ ప్రజల తాగునీటి కష్టాలను తీర్చేందుకు ముందుకు వచ్చి, ఈ ప్రాజెక్టుకు సహకరించిన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మరియు మంత్రి నారా లోకేష్‌లకు నియోజకవర్గ ప్రజల తరపున స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ తాగునీటి ప్రాజెక్టు ద్వారా నర్సీపట్నం ప్రాంతంలో దశాబ్దాలుగా వేధిస్తున్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుండటంతో స్థానిక ప్రజలు, నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నీట్ విద్యార్థులపై దాడి అమానుసం...



**చోడవరం జూలై 22 (పెన్ సత్తా)**"ఢిల్లీలో నీట్ విద్యార్థులపై దాడి జరగడం చాలా అమానుస్యమైన చర్య అని మాదిగ ఉద్యోగుల సంఘం అనకాపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కండెల్లి వెంకట్రావు అన్నారు. అనకాపల్లి జిల్లా చోడవరంలో స్థానిక విలేకరులతో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నీట్ పరీక్షలు సరిగ్గ నిర్వహించకుండా, పరీక్షల అవకతవకలు జరగడం విద్యార్థిని జీవితాలతో ఆట్లాడుకోవడం తల్లిదండ్రుల యొక్క శోభా బాధ ఆయనపై పడుతుందన్నారు. ధర్నా చేసిన విద్యార్థులను లాఠీచార్జి బాష్ప వాయువు ప్రయోగించడం ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరూ తన యొక్క సమస్యను చెప్పుకునే హక్కు ఉన్నప్పటికీ చాలా దారుణంగా విద్యార్థులపై లాఠీచార్జి హేయమైన చర్యని ఖండించారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల సమాఖ్య అనకాపల్లి జిల్లా వైస్ ప్రెసిడెంట్ కొత్తల ఈశ్వరరావు మాదిగ ఉద్యోగుల సమాఖ్య అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి మోర్తా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు....

## పొలం పిలుస్తుంది





**జూలై 22 (పెన్ సత్తా)** నక్కపల్లి మండలం ఉపమాక రైతు భరోసా కార్యాలయంలో పొలం పిలుస్తుంది ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం పిఎసిఎస్ చైర్మన్ కుప్పిశెట్టి బుజ్జి మాట్లాడుతూ రైతుసోదరులు అందరూ పంట బీమా నమోదు చేసుకోవాలని,అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ ద్వారా డబ్బులు పడని రైతులు సంబంధిత పత్రాలు అందిస్తే మండల వ్యవసాయ అధికారి వారి ద్వారా సమస్యలు పరిష్కరించి డబ్బులు పడేవిధంగా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో అగ్రికల్చరల్ ఏవో ఉమా ప్రసాద్, మాజీ సర్పంచ్ ప్రగడ వీరబాబు, కొంకిపూడి దొరబాబు, యలమంచిలి చంద్రరావు, తోలేటి శ్రీను, కొప్పిశెట్టి వెంకటేశ్వరరావు,వ్యవసాయ శాఖ సిబ్బంది సత్యనారాయణ, రవికుమార్, పలువురు రైతులు పాల్గొన్నారు

## సముద్రతీరంలో రాజయ్యపేట మత్స్యకారుడు గల్లంతు లిరాజయ్యపేట గ్రామంలో విషాదం





**జూలై 22 (పెన్ సత్తా):**అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజయ్యపేట గ్రామానికి చెందిన వలస మత్స్యకారుడు పిక్కి రమణ ఒడిశా రాష్ట్రంలోని కోణార్క్ సముద్ర తీరంలో గల్లంతయ్యాడు. గ్రామానికి చెందిన పలువురు మత్స్యకారులు పది రోజుల క్రితం చేపల వేట కోసం కోణార్క్‌కు వలస వెళ్లారు. బుధవారం తెల్లవారుజామున సుమారు 4 గంటల సమయంలో ఐదుగురు మత్స్యకారులు సముద్రంలో చేపల వేట ముగించుకుని తిరిగి వస్తుండగా, అలల ఉధృతి కారణంగా వారి బోటు బోల్తా పడి ప్రమాదంలో రాజయ్యపేటకు చెందిన పిక్కి రమణ సముద్రంలో గల్లంతయ్యాడు. సమాచారం అందుకున్న తోటి మత్స్యకారులు, మెరైన్ పోలీసులు వెంటనే గాలింపు చర్యలు చేపట్టారు. అయితే, ఇప్పటివరకు ఆయన ఆచూకీ లభించలేదు.పిక్కి రమణ గల్లంతైన వార్తతో రాజయ్యపేట గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. నక్కపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారూ

# విశాఖలో రియల్ షాక్



ఉత్తరాంధ్ర రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రాజెక్ట్ ఒక గేమ్ ఛేంజర్‌గా మారిన మాట వాస్తవమే. అయితే, దీనిని ఆసరాగా చేసుకుని విశాఖ నగర శివారైన ఆనందపురం జంక్షన్ నుండి పద్మనాభం, భోగాపురం వెళ్లే కారిడార్లలో భూముల ధరలు ఇప్పుడు ఊగిసలాడుతున్నాయి. విమానాశ్రయ పనులు శరవేగంగా సాగుతుండటంతో ఇన్వెస్టర్లు ఇటువైపు మొగ్గు చూపుతారనే అంచనాలతో రేట్లు విపరీతంగా పెంచేసారు. కానీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి పరిశీలిస్తే.. ఆ రేట్లకు, ఇక్కడి వాస్తవ మార్కెట్ డిమాండ్‌కు అస్సలు పొంతన లేకపోవడంతో ధరల్లో భారీ హెచ్చుతగ్గులు కనిపిస్తూ, కొనుగోలుదారులను అయోమయంలో పడేస్తున్నాయి.ఈ ప్రాంతంలో ధరలు స్థిరంగా ఉండకపోవడానికి ప్రధాన కారణం కొందరు బ్రోకర్లు, స్థానిక డెవలపర్లు సృష్టించిన ఊహాజనిత మార్కెట్ మాత్రమే. భోగాపురం ఎయిర్‌పోర్ట్ వచ్చేస్తోంది కాబట్టి రాత్రికి రాత్రే ఇక్కడ భూముల విలువ కోట్లకు చేరుతుందనే కలరింగ్ ఇచ్చి, ల్యాండ్ రేట్లను అమాంతం ఆకాశానికి చేర్చారు. ఎకరం లేదా గజం ధరను వాస్తవ విలువ కంటే మూడు, నాలుగు రెట్లు పెంచి బోర్డులు పెట్టారు. అయితే, ఈ విపరీతమైన హైప్ కారణంగా సామాన్య, మధ్యతరగతి కొనుగోలుదారులు ఈ జోన్ వైపు రావడమే మానేశారు.దీని ఫలితంగా.. ఆనందపురం, పద్మనాభం లోపలి పరిసరాల్లో వెలిసిన కొన్ని వెంచర్లు ఇప్పుడు కస్టమర్లు లేక వెలవెలబోతున్నాయి. ప్రారంభంలో భారీ ఆర్భాటంతో, ఆకర్షణీయమైన బ్రోచర్లతో ప్లాట్ల అమ్మకాలు జరిపినప్పటికీ.. ఇప్పుడు అక్కడ కొనే నాథుడే కరువయ్యాడు. మున్సిపల్ అనుమతులు లేకుండా, కేవలం పంచాయతీ లేఅవుట్లతో వేసిన వెంచర్లలో పెట్టుబడి పెడితే భవిష్యత్తులో చిక్కులు వస్తాయని ఇన్వెస్టర్లు గ్రహించడంతో ఈ పరిస్థితి తలెత్తింది. ఆర్టిఫిషియల్ హైప్‌తో పెరిగిన రేట్లు కాస్తా.. ఇప్పుడు డిమాండ్ లేక ఒక్కసారిగా కిందికి పడిపోతున్నాయి.అందుకే ఈ కారిడార్‌లో పెట్టుబడి పెట్టాలనుకునే వారు తీవ్ర అప్రమత్తతతో వ్యవహరించాలని మార్కెట్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆనందపురం-పద్మనాభం బెల్ట్‌లో భవిష్యత్తు ఉన్నప్పటికీ.. కేవలం ఎయిర్‌పోర్ట్ సెంటిమెంట్‌ను నమ్మి అడ్డగోలు ధరలకు అన్-అప్రూవ్డ్ ప్లాట్లు కొని ఇరుక్కోవద్దని సూచిస్తున్నారు

# తమ్మినేనికి బిగుస్తున్న ఉచ్చు



శాసనసభాపతిగా రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి, చట్టాలను కాపాడాల్సిన స్థానంలో కూర్చుని నీతులు చెప్పిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత తమ్మినేని సీతారాం అక్రమాల జాతకం ఇప్పుడు ఒక్కొక్కటిగా బట్టబయలవుతోంది. ఒకప్పుడు ఆముదాలవలస రాజకీయాన్ని ఏలిన తమ్మినేని, ఆయన కుటుంబం చేసిన అడ్డగోలు భూకబ్జాలు, దొంగ రిజిస్ట్రేషన్ల దందాలు ఇప్పుడు వెలుగులోకి వస్తుండటంతో తీవ్ర కలకలం రేగుతోంది. భూకబ్జా, ఫోర్జరీ కేసులో పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయడమే ఆలస్యం.. ఆయన తన భార్య, కుమారుడితో సహా రాత్రికి రాత్రే పరారవ్వడం జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.బ్రతికున్న వ్యక్తులను చనిపోయినట్లు చూపిస్తూ, వారి వారసులమంటూ ఫోర్జరీ పత్రాలు సృష్టించి భూములను కాజేసిన ఒక నకిలీ దస్తావేజుల స్కామ్ వెలుగులోకి వచ్చింది. అసలైన యజమానులు బ్రతికే ఉన్నప్పటికీ, నకిలీ డెత్ సర్టిఫికెట్లు, మ్యుటేషన్ కాగితాలు సృష్టించి అడ్డగోలుగా తమ పేరున దొంగ రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారనే బలమైన ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ వ్యవహారంలో పోలీసులు విచారణ జరిపి తమ్మినేని కుమారుడు చిరంజీవి నాగ్ , తమ్మినేని సీతారాం , ఆయన భార్య తమ్మినేని వాణి లపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు.అధికారంలో ఉన్న సమయంలో స్పీకర్ పదవిని అడ్డం పెట్టుకుని తమ్మినేని కుటుంబం ఆముదాలవలస నియోజకవర్గంతో పాటు శ్రీకాకుళం పరిసర ప్రాంతాల్లో వేల గజాల ప్రైవేటు వ్యక్తుల ఆస్తులను, ప్రభుత్వ భూములను భయభ్రాంతులకు
గురిచేసి కాజేశారన్న విమర్శలు మూటగట్టుకున్నారు. బాధిత భూయజమానులు గతంలో అధికారులకు ఫిర్యాదు చేసినా, నాటి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఆయనకున్న రాజకీయ ప్రాబల్యం వల్ల పోలీసులు, రెవెన్యూ అధికారులు కేసులు నమోదు చేయడానికి కూడా జంకారు. ఇప్పుడు ప్రభుత్వం మారడం, బాధిత కుటుంబాలు ఆధారాలతో పోలీసులను ఆశ్రయించడంతో తమ్మినేని పాపాల పుట్ట
పగిలింది.శాసనసభలో సభాపతిగా విలువలు, నైతికతల గురించి గొప్పగా ఉపన్యాసాలు ఇచ్చిన తమ్మినేని.. తీరా చూస్తే ప్రైవేటు వ్యక్తుల కష్టార్జితమైన ఆస్తులపై కన్నేసి అక్రమాలకు పాల్పడటంపై ఆముదాలవలస ప్రజలు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం పోలీసులు ఆయనతో పాటు ఆయన కుటుంబ సభ్యుల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఒకప్పుడు అధికారం చూపి బెదిరించిన నేతలు, నేడు కేసు నమోదవ్వగానే చట్టం నుంచి తప్పించుకోవడానికి పరారవ్వడంపై స్థానికులు మండిపడుతుండగా, తవ్వే కొద్దీ తమ్మినేని కబ్జాల లెక్కలు మరిన్ని బయటకు రానున్నట్లు తెలుస్తోంది

**మిస్సింగ్....**

శాసనసభ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం మరియు ఆయన కుటుంబ సభ్యులు అజ్ఞాతంలోకి వెళ్లినట్లు జోరుగా ప్రచారం సాగుతోంది. అరెస్ట్ భయంతోనే వారు పరారయ్యారని, ప్రస్తుతం వారి కోసం ప్రత్యేక పోలీసు బృందాలు గాలిస్తున్నాయని తెలుస్తోంది. చాపురం వద్ద జరిగిన ఈ ల్యాండ్ స్కామ్ వ్యవహారంలో శ్రీకాకుళం రూరల్ పోలీసులు మొత్తం 13 మందిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.ఈ కేసులో తమ్మినేని కుటుంబ సభ్యులను కీలక నిందితులుగా చేర్చారు. ఇందులో మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాంను ఏ-6 గా, ఆయన భార్య తమ్మినేని వాణిని ఏ-7గా, మరియు వారి కుమారుడు తమ్మినేని వెంకట శ్రీరామ చిరంజీవి నాగ్‌ను ఏ-5గా పోలీసులు నిందితుల జాబితాలో చేర్చారు. పోలీసుల దర్యాప్తు వివరాల ప్రకారం.. చాపురం సత్యసాయి నగర్ లేఅవుట్ పరిధిలో దాదాపు రూ. 4 కోట్ల విలువైన 900 గజాల స్థలంపై ఈ వివాదం నెలకొంది. అసలు భూ యజమాని బతికి ఉండగానే, ఆయన చనిపోయినట్లు నకిలీ మరణ ధృవీకరణ పత్రం సృష్టించారు.అంతేకాకుండా, ఒడిశాకు చెందిన ఒక మహిళను ఆ యజమాని కుమార్తెగా చూపిస్తూ తప్పుడు వారసత్వ పత్రాల ద్వారా ఈ స్థలాన్ని తమ్మినేని కుమారుడి పేరిట అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించినట్లు ఆధారాలు లభించాయి. బాధితుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన శ్రీకాకుళం పోలీసులు ఈ కుట్రకు సహకరించిన మధ్యవర్తులు, డాక్యుమెంట్ రైటర్లు సహా ఇప్పటికే 8 మందిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అయితే ఈ కేసులో ప్రధాన సూత్రధారులుగా భావిస్తున్న తమ్మినేని సీతారాం, ఆయన భార్య, కుమారుడు ప్రస్తుతం పరారీలో ఉండటంతో వారిని పట్టుకునేందుకు పోలీసులు రంగం సిద్ధం చేశారు. వారి ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి

**గాలింపు చర్యలు ముమ్మరం చేసినట్లు సమాచారం**

గ్రీవెన్స్ లో వృద్ధ దంపతుల ఫిర్యాదు..

కొద్దిరోజుల కిందట ఓ వృద్ధ దంపతులు తమ్మినేని కుటుంబ సభ్యులపై ఏకంగా కలెక్టరేట్ గ్రీవెన్స్ లోనే ఫిర్యాదు చేశారు. ఆమదాలవలస టిఎస్ఆర్ కళాశాలకు సమీపంలో ఓ వృద్ధ దంపతులకు 8 సెంట్లు
స్థలం ఉంది. అయితే ఆ స్థలాన్ని తమ్మినేని కుటుంబం ఆక్రమించేందుకు ప్రయత్నాలు చేసిందంటూ ఆ వృద్ధ దంపతులు సీఎంవో తో పాటు ఎస్పీ నిర్వహించిన ప్రజా పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. దీంతో డిఆర్ఓ విశ్వేశ్వరరావు, ఆమదాలవలస తహసిల్దార్, సర్వే అధికారులు వెళ్లి స్థలాన్ని బాధితులకు అప్పగించారు. అయితే ఇది జరిగి వారం రోజుల వ్యవధి కూడా కాలేదు.. శ్రీకాకుళం లో నాలుగు కోట్ల విలువైన భూమిని అక్రమ మార్గంలో స్వాధీనం చేసుకోవడం వెలుగులోకి వచ్చింది.మరోవైపు టెక్కలి మండలం చింతామణి గ్రామంలో ఏకంగా 23 ఎకరాల భూమిని తన కుమారుడి పేరుతో బలవంతంగా రాయించుకున్నారన్న ఆరోపణలు ఇప్పుడు వినిపిస్తున్నాయి. తమ్మినేని సీతారాం స్పీకర్ గా ఉన్న సమయంలోనే చింతామణి గ్రామంలోని 324 సర్వే నెంబర్ లో భూమిపై ఆయన కన్ను పడినట్లు
తెలుస్తోంది. గ్రామస్తులను భయపెట్టి మరి బలవంతంగా రాయించుకున్నారని శ్రీకాకుళం రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. గతంలో ఆమదాలవలసకు చెందిన ఓ వ్యక్తి తమ్మినేని కుటుంబంతో ఎంతో సన్నిహితంగా ఉండేవారు. అయితే ఆయన మరణించిన తర్వాత వారసులు మధ్య గొడవలు జరిగాయి. అయితే వారి ఇల్లును తమ్మినేని సీతారాం భార్య వాణి బలవంతంగా స్వాధీనం చేసుకున్నట్లు
తెలుస్తోంది. ఆమదాలవలసకు చెందిన ఓ పోలీస్ కానిస్టేబుల్ అనారోగ్యంతో చనిపోయారు. అయితే తమకు కొంత మొత్తం అప్పుగా ఉన్నారని చెప్పి.. ఆయన కుటుంబాన్ని బెదిరించి ఒక ఇల్లును బలవంతంగా లాక్కున్నారని ఆరోపణ కూడా ఇప్పుడు వినిపిస్తోంది. ఇప్పుడు బాధితులు ఒక్కొక్కరు ముందుకు వచ్చి ఫిర్యాదులు చేస్తుండడంతో తమ్మినేని ఫ్యామిలీ చుట్టూ ఉచ్చు బిగిస్తోంది.

# ఢిల్లీ నేతల అపాయింట్ మెంట్ కోరిన జగన్

మద్యం కుంభకోణం ఏపీ లో ప్రకంపనలు సృష్టించింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో భారీ కుంభకోణం జరిగింది. అయితే దీనిపై ఏర్పాటైన సీట్ విచారణ తుది దశకు వచ్చింది. అంతిమ లబ్ధిదారుడు ఎవరు అనే దానిపై ఒక క్లారిటీ వచ్చింది. ప్రధానంగా మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని విచారించేందుకు ఈడి రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. ఒకటి రెండు రోజుల్లో నోటీసులు ఇచ్చేందుకు సిద్ధపడుతున్నట్లు సమాచారం. అదే జరిగితే ఈ కేసు తుది దశకు వచ్చినట్టే. జగన్మోహన్ రెడ్డి భయం కూడా అదే. అందుకే ఇప్పుడు ఆయన కేంద్ర పెద్దలను ఆశ్రయించినట్లు పొలిటికల్ వర్గాల్లో ప్రచారం నడుస్తోంది.వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో దాదాపు 3800 కోట్ల రూపాయల మద్యం కుంభకోణం జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇది అధికారికంగా మాత్రమే. అనధికారికంగా అంతకుమించి అన్నట్టు పరిస్థితి ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. ప్రస్తుతం ఎలాంటి ఆర్థిక వ్యవహారాలు అయినా డిజిటల్ లావాదేవీల రూపంలో జరుగుతున్నాయి. అటువంటిది వైసిపి హయాంలో ప్రభుత్వ మద్యం దుకాణాల్లో డిజిటల్ లావాదేవీలు జరగలేదు. దీని వెనుక భారీగా మతలబు ఉన్నట్లు తెలుస్తోంది. అందుకే ఈడి రంగప్రవేశం చేసింది. అయితే ఇప్పుడు అదే ఈడి ఏకంగా మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి విచారణకు పిలిచేందుకు సిద్ధపడుతున్నట్లు ప్రచారం నడుస్తోం ది. అదే జరిగితే జగన్మోహన్ రెడ్డికి చిక్కులు తప్పేలా లేవుప్రస్తు తం జగన్మోహన్ రెడ్డి కేంద్ర పెద్దలను ఆశ్రయించినట్లు పొలిటికల్ వర్గాల్లో ఒక ప్రచారం సాగుతోంది. ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోడీతో పాటు అమిత్ షా అపాయింట్మెంట్ కోరినట్లు తెలుస్తోంది. మద్యం కుంభకోణంలో ఎప్పుడైతే ఈడి ప్రవేశం ముందు అప్పటినుంచి జగన్ లో ఒక రకమైన భయం ఏర్పడింది.d

అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ విచారణకు ఆదేశించింది. అయితే అది రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉండడంతో.. కేవలం రాజకీయ కక్ష సాధింపులో భాగం అని ప్రచారం సాగింది. కానీ ఇందులో కీలకమైనఆర్థిక ఆధారాలు, రుజువులు దొరకడంతో ఈడి ఎంట్రీ ఇచ్చింది. అప్పటినుంచి జగన్మోహన్ రెడ్డిలో భయం ప్రారంభమైనట్లు తెలుస్తోంది.. అందుకే కేంద్ర పెద్దలను ఆశ్రయించినట్లు ప్రచారం సాగుతోంది. మరిఅందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి

## పోలవరం కోసం క్రెడిట్ వార్

పోలవరం క్రెడిట్ తమదే అని అంటోంది ఏపీ కమలదళం. కేంద్రం ఇచ్చిన నిధులతోనే పోలవరం వంటి భారీ ప్రాజెక్ట్ పూర్తి అవుతోందని గట్టిగా చెప్పుకుంటోంది. పోలవరానికి ఉదారంగా కేంద్రం ఇచ్చిన ఆర్థిక చేయూత గొప్పదని ఏపీ బీజేపీ నేతలు చెబుతున్నారు. తాజాగా ఏపీ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఆధ్వర్యంలో ఆ పార్టీ కేంద్ర మంత్రి సహా ఎమ్మెల్యేలు కీలక నేతలు పోలవరం సందర్శన కార్యక్రమం చేపట్టారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అండతోనే పోలవరం ప్రాజెక్ట్ కల నిజం అయింది అని బీజేపీ నేతలు అంటున్నారు.అయితే పోలవరం ప్రాజెక్ట్ వ్యవహారం ఈనాటిది కాదు. 2004లో అప్పటి ఉమ్మడి ఏపీ కాంగ్రెస్ ముఖ్యమంత్రి పోలవరం ప్రాజెక్ట్ ని సాకారం చేయడానికి కృషి చేశారు. అనేక అనుమతులను ఆయన అయిదేళ్ళ ముఖ్యమంత్రిత్వంలోనే సాధించారు. రెండవ టెర్మ్ 2009లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొద్ది నెలలకే వైఎస్సార్ మరణించారు. ఆయన ఆలోచన మేరకు అయితే 2014లోగా పోలవరం పూర్తి చేస్తే ఏపీ విడిపోయినా సాగు తాగు నీటికి ఇబ్బంది రాదని అని అంటారు. అయితే అది అలా జరగలేదు. ఈలోగా 2014లో విడిపోవడమే ముందు జరిగింది. అయితే దానికంటే ముందు కేంద్రంలో యూపీయే ప్రభుత్వం పోలవరం ని జాతీయ ప్రాజెక్టుగా గుర్తిస్తూ విభజన చట్టంలో పెట్టడమే ఏపీకి అతి పెద్ద వరం అయింది. ఇక బీజేపీ 2014 నుంచి అధికారంలో ఉంది. పోలవరం 2027 నాటికి పూర్తి అవుతుంది అనుకున్నా బీజేపీ పెద్దలకు పూర్తి చేయడానికి 13 ఏళ్ళు పట్టిందా అన్న చర్చ కూడా జనంలో నుంచి వస్తోంది.పోలవరం అడుగులు తగ్గింపు పోలవరం ప్రాజెక్టు గరిష్ట ఎత్తును 45.72 మీటర్లు అంటే 150 అడుగులుగా నిర్మించాలన్నది వాస్తవ అంచనాగా ఉంది. అయితే తొలిదశలో 41.15 మీటర్లకు అంటే 135 అడుగులు కుదించారని విపక్షాలు నుంచి విమర్శలు ఉన్నాయి. అయితే రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర జలశక్తి శాఖ ఇచ్చిన స్పష్టత ప్రకారం పోలవరం ప్రాజెక్టు అసలు ఎత్తు 45.72 మీటర్లుగానే ఉంటుందని అంటున్నారు. అయితే 2027 నాటికి మాత్రం 41.15 మీటర్ల ఎత్తున నిర్మించి పూర్తి చేస్తున్నారా లేదా 45.72 మీటర్ల దాకా వాస్తవ ప్రణాళిక ప్రకారం పూర్తి చేస్తున్నారా అన్నది చూడాల్సి ఉందని అంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ఎత్తును తగ్గించే ప్రతిపాదనను ఎప్పుడూ ఆమోదించలేదని ప్రాజెక్టు ఎప్పటికైనా 45.72 మీటర్ల ఎత్తులోనే పూర్తవుతుందని స్పష్టం చేసిన నేపథ్యంలో ఆ దిశగానే 2027లో పోలవరం ప్రాజెక్ట్ ఏపీకి అందిస్తే బీజేపీకి ఎంతో క్రెడిట్ దక్కుతుందని అంటున్నారు. ఇదిలా ఉంటే పోలవరం ప్రాజెక్ట్ తమ క్రెడిట్ అని బీజేపీ నేతలు ఏపీకి ఇచ్చిన నిధులను లెక్కతో సహా చెబుతున్నారు. అదే విధంగా అమరావతి రాజధాని కోసం అక్కడ అభివృద్ధి కార్యక్రమాల కోసం ఇచ్చిన నిధుల గురించి కూడా ప్రస్తావిస్తున్నారు. అలాగే రాయలసీమలో ఇటీవల కాలంలో వచ్చిన ప్రాజెక్టుల వెనక కేంద్రం కృషి ఉందని గుర్తు చేస్తున్నారు ఇవన్నీ కూడా ఏపీ జనాల మెప్పు పొంది బీజేపీ ఏపీకి చేసిన మేలు ఇదని చెప్పుకోవడానికి తాపత్రయపడుతున్నారు. అయితే ప్రజలు ఈ విషయంలో క్రెడిట్ ఎవరికి ఇస్తారుఅన్నది చూడాల్సి ఉంది. ఎందుకంటే కాంగ్రెస్ సీఎం వైఎస్సార్ పునాది వేశారు అని ఆ పార్టీ అంటోంది. అలాగే అప్పటి యూపీయే ప్రభుత్వం పోలవరానికి జాతీయ హోదా ఇచ్చి విభజన చట్టంలో పెట్టిందనిఅంటున్నారు. టీడీపీ అయితే తమ నిరంతర పర్యవేక్షణతోనే వేగంగా పోలవరం పూర్తి చేశామని చెబుతోంది. లేట్ గా వచ్చినా లేటెస్ట్ గా తాము కూడా క్రెడిట్ రేసులో ఉన్నామని బీజేపీ నేతలు అంటున్నారు. చూడాలి మరి పోలవరం ఎవరి రాజకీయ జాతకం మారుస్తుందో.

## ఏపీ వ్యాప్తంగా కామన్ జోనింగ్ నిబంధనలు

ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా భూ వినియోగం, పట్టణాభివృద్ధిని క్రమబద్ధీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఒకే రకమైన, నిబంధనల ఆధారిత ఫ్రేమ్‌వర్క్‌ను ప్రవేశపెడుతూ కామన్ జోనింగ్
నిబంధనలు 2026ను నోటిఫై చేసింది. గతంలో 2025 అక్టోబర్ 22న మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ జారీ చేసిన జీవో నంబర్ 216 స్థానంలో ఈ కొత్త నిబంధనలు అమల్లోకి రానున్నాయి.ఏపీ ప్రభుత్వంఅమరావతి మినహాఈ కొత్త రూల్స్ రాష్ట్ర రాజధాని ప్రాంతం మినహా, మిగిలిన అన్ని ప్రాంతాల్లోని మాస్టర్ ప్లాన్లు, జోనల్ డెవలప్‌మెంట్ ప్లాన్లు, జనరల్ టౌన్ ప్లానింగ్ స్కీమ్‌లకువర్తిస్తాయి. గతంలో ఉన్న అనేక రకాల జోనింగ్ విధానాలను రద్దు చేస్తూ, కొత్త ఫ్రేమ్‌వర్క్‌లో భూ వినియోగాన్ని 9 ప్రామాణిక కేటగిరీలుగా సరళీకరించారు. అవి : రెసిడెన్షియల్ (నివాస ప్రాంతాలు),కమర్షియల్ (వాణిజ్య ప్రాంతాలు), పబ్లిక్ ఢ సెమీ-పబ్లిక్ (ప్రజా, ప్రభుత్వ అవసరాలు), రిక్రేషనల్ (వినోద ప్రదేశాలు, ఇండస్ట్రియల్ (పరిశ్రమలు), ట్రాన్స్‌పోర్టేషన్ (రవాణా రంగానికి సంబంధించినవి), మిక్స్‌డ్‌యూజ్ (బహుళ ప్రయోజన జోన్లు), అగ్రికల్చరల్ (వ్యవసాయ మండలాలు), డెవలప్‌మెంట్-రెస్ట్రిక్టెడ్ జోన్లు (అభివృద్ధి నిషిద్ధ ప్రాంతాలు) ఉన్నాయి.డెవలప్‌మెంట్-రెస్ట్రిక్టెడ్' కేటగిరీ కిందకు చారిత్రకకట్టడాలు(హెరిటేజ్), రక్షణ రంగానికి చెందిన రక్షిత ప్రాంతాలు, అడవులు, కొండలు, జలవనరులు, పర్యావరణ సున్నిత ప్రాంతాలు, తీరప్రాంత నియంత్రణ జోన్లు వస్తాయి.ప్రత్యేకంగా లిస్ట్ఈ కొత్త నిబంధనలలోప్రభుత్వం 'జోన్ల వారీగా నెగెటివ్-లిస్ట్' విధానాన్ని తీసుకొచ్చింది. అంటే, ఒక నిర్దిష్ట జోన్‌లో ఏయే పనులను/వ్యాపారాలను చేయకూడదో (నిషేధించారో) ఆ జాబితాను మాత్రమే ఇస్తారు. ఆ జాబితాలో లేని,పర్యావరణానికి, నిబంధనలకు అనుకూలంగా ఉండే ఇతర పనులను అక్కడ చేపట్టవచ్చు. అయితే ప్రతి అభివృద్ధి పని కూడా కచ్చితంగా ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ రూల్స్, లేఅవుట్ రూల్స్, పర్యావరణనిబంధనలు, రోడ్డు వెడల్పు, పార్కింగ్ ప్రమాణాలు, సేఫ్టీ డిస్టెన్స్ నిబంధనలకు లోబడి ఉండాలికాలుష్యం కలిగించే పరిశ్రమలు, ప్రమాదకరమైన స్టోరేజ్ గోదాములు, స్లాటర్ హౌస్‌లు, పెద్ద లాజిస్టిక్స్ కేంద్రాలు,మైనింగ్ మరియు వ్యర్థాల పారేసే పనులను రెసిడెన్షియల్ ఏరియాల్లో పూర్తిగా నిషేధించారు. పార్కులు, అడవులు, కొండలు, జలవనరులు, హెరిటేజ్ ప్రాంతాలలో ప్రకృతికి విఘాతం కలిగించే ఎలాంటినిర్మాణాలకు అనుమతి ఉండదు.కనీసం 300 చదరపు మీటర్ల స్థలం ఉండి, 60 అడుగులు లేదా అంతకంటే ఎక్కువ వెడల్పు ఉన్న రోడ్డు పక్కన ఉండే ప్లాట్లలో, నిర్ణీత ఇంపాక్ట్ ఫీజు మరియుల్యాండ్-యూజ్ ఛార్జీలు చెల్లించి నిర్దేశిత నాన్-రెసిడెన్షియల్ పనులు చేసుకోవచ్చు. (ఈ వెసులుబాటు పార్కులు, రక్షిత జోన్లకు వర్తించదు).పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ నిబంధనలకు లోబడి, తగిన బఫర్‌జోన్లు పాటిస్తూ వైట్, గ్రీన్ కేటగిరీ పరిశ్రమలను వ్యవసాయ జోన్లలో ఏర్పాటు చేసుకోవచ్చు. అగ్రికల్చర్ ల్యాండ్‌లో ఫార్మ్‌హౌస్ కట్టుకోవాలంటే కనీసం 0.50 ఎకరం స్థలం ఉండాలి. మొత్తం స్థలంలో నిర్మాణవిస్తీర్ణం 10 శాతానికి మించకూడదు. భవనం గరిష్టంగా +o1 అంతస్తులు, 11 మీటర్ల ఎత్తులోపు మాత్రమే ఉండాలి. రోడ్డు వెడల్పులు, పార్కింగ్, సెట్‌బ్యాక్‌లు, నదులు, కాలువలు, చెరువుల చుట్టూఉండే బఫర్ జోన్ల నిబంధనలు యథావిధిగా ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ రూల్స్, 2017 మరియు తదుపరి సవరణల ప్రకారమే అమలు అవుతాయని అధికారులు స్పష్టం చేశారు.

## పోటీకి రెడీ అవుతున్న తోట

మాజీ ఐఏఎస్ అధికారి తోట చంద్రశేఖర్ తిరిగి యాక్టివ్ అయ్యేందుకు సిద్ధమయ్యారు. అయితే ఆయన ఏ పార్టీలో చేరతారన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. తోట చంద్రఖేశఖర్ బీఆర్ఎస్ ఏపీ
అధ్యక్షుడిగా పనిచేశారు. ఇప్పుడు ఆ పార్టీలో దాదాపుగా లేరనే చెప్పాలి. తాజాగా తోట చంద్రశేఖర్ రెండు పార్టీల వైపు చూస్తున్నట్లు తెలిసింది. బీజేపీలో చేరడం, లేదా వైసీపీలో చేరడంపైనే ఆయన
ఎక్కువగా ఫోకస్ పెట్టినట్లు తెలిసింది. జనసేనలో చేరే అవకాశం లేకపోవడంతో ఇక ఈ రెండు పార్టీల్లో ఏదో ఒక దానిలో చేరి వచ్చే ఎన్నికల్లో తన అదృష్టాన్ని పరీక్షించుకోవాలని చూస్తున్నారు. అయితే రెండుపార్టీల నుంచి ఇంకా గ్రీన్ సిగ్నల్ రాలేద చిరంజీవితో సమావేశం తర్వాత... కొంత కాలం క్రితం మెగాస్టార్ చిరంజీవితో తోట చంద్రశేఖర్ సమాశమయ్యారు. తోట చంద్రశేఖర్ జనసేనలో చేరబోతున్నారన్నప్రచారం గత కొంత కాలంగా జరుగుతుంది. తెలంగాణలో బీఆర్ఎస్ ఓటమి నేపథ్యంలో ఆయన బీఆర్ఎస్ అధ్యక్ష పదవికి రాజీనామా చేసి జనసేనలో చేరతారని జోరుగా ఊహాగానాలు వచ్చాయి. అందుకేచిరంజీవిని కలిశారని అనుకున్నారు. కానీ జనసేన నుంచి ఆయనకు సానుకూల స్పందన రాలేదని తెలిసింది. ఆయన సొంత మీడియాలో కూడా జనసేనకు వ్యతిరేకంగా వార్తలు వస్తున్న నేపథ్యంలో వైసీపీలేదా బీజేపీలో చేరతారని తాజాగా ఆయన అనుచరులు చెబుతున్నారు.... తోట చంద్రశేఖర్ కాపు సామాజికవర్గం కావడంతో వైసీపీ కూడా ఆయన చేరిక పట్ల కొంత సానుకూలతగా ఉన్నట్లు తెలిసింది.గుంటూరు జిల్లాలోనే ఒక నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని తోట చంద్రశేఖర్ భావిస్తున్నారు. ఆ హామీ పార్టీ నాయకత్వం నుంచి లభిస్తే త్వరలోనే ఆయన చేరిక ఉంటుందని అంటున్నారు. గుంటూరుపశ్చిమ నియోజకవర్గంలో బలమైన నేత అవసరం తోట చంద్రశేఖర్ సామాజికవర్గం పరంగా, ఆర్థికంగా బలమైన నేత కావడంతో ఆయన చేరికకు పెద్దగా అభ్యంతరాలు ఉండకపోవచ్చని అంటున్నారు.త్వరలోనే తోట చంద్రశేఖర్ చేరిక ప్రకటన వస్తుందని, తద్వారా వైసీపీకి కూడా కాపు సామాజికవర్గం నుంచి మరికొంత బలం చేకూరుతుందని ఆ పార్టీ నాయకత్వం భావిస్తున్నట్లు సమాచారం. అయితే జగన్
దీనిపై ఫైనల్ డెసిషన్ తీసుకోవాల్సి ఉంది.

# 10 ఏళ్లలో 152 పేపర్ లీక్‌లు.. ఒక్కరికీ శిక్ష లేదు



**న్యూఢిల్లీ:** భారతదేశ విద్యా వ్యవస్థను మోదీ ప్రభుత్వం నాశనం చేస్తోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. విద్యార్థుల డిమాండ్లు పూర్తిగా చట్టబద్ధమైనవని, వాటిపై రాజీ పడటానికి ఆస్కారం లేదని తేల్చిచెప్పారు. విద్యార్థుల పోరాటానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. నీట్--యూజీలో అవకతవకలు జరిగాయని, దీనికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ ధర్మేంద్ర ప్రధాన్ ఎందుకు రాజీనామా చేయడం లేదని నిలదీశారు. నిరసనకు దిగిన విద్యార్థులు ఉగ్రవాదులు కాదని.. వారు కేవలం నిష్పక్షపాతమైన విద్యా వ్యవస్థ కావాలని కోరుతున్నారని చెప్పారు. పరీక్షల్లో అక్రమాల వల్ల నష్టపోయిన వారికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ క్షమాపణ చెప్పాల్సిందేనని పేర్కొన్నారు. విద్యార్థులపై దాడికి బాధ్యులైన ప్రతి ఒక్కరినీ జవాబుదారీగా చేయాలన్నారు. రాహుల్ గాంధీ బుధవారం ఢిల్లీలో ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. దేశంలో విద్యా వ్యవస్థ రిగ్గింగ్‌కు గురైందని, అది సామాన్య ప్రజలకు అందుబాటులో లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. సోమవారం 'చలో సంసద్' నిరసన సందర్భంగా విద్యార్థులపై పోలీసుల దాడికి సంబంధించిన వీడియోను రాహుల్ ప్రదర్శించారు. ప్రభుత్వం, పాలకులు భయాందోళనలో ఉన్నారని, అందుకే విద్యార్థులను, ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకుంటున్నారని ధ్వజమెత్తారు. రాహుల్ గాంధీ ఇంకా ఏం మాట్లాడారంటే..

**విద్యార్థుల డిమాండ్లు నెరవేర్చాలి..**

"ప్రధానమంత్రి నివాసం వద్ద మంగళవారం శాంతియుత నిరసనలో పాల్గొన్న నన్ను బలవంతంగా ఈడ్చేశారు. భౌతిక దాడి చేశారు, నిర్బంధించారు. అవన్నీ నేను లెక్కచేయను. అవి చాలా చిన్న విషయాలు. ప్రజల ఆకాంక్షలను వ్యక్తం చేయడమే నా పని. ఇప్పుడున్న విద్యా వ్యవస్థ వల్ల పేదలు ఇబ్బంది పడుతుండగా, ధనవంతులు పేపర్ లీక్‌లతో పరీక్షల్లో ఉత్తీర్ణులవుతున్నారు. ఈ పరిస్థితి కచ్చితంగా మారాలి. విద్యార్థులు లేవనెత్తిన మూడు డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలి. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి. విద్యార్థులపై దాడి చేసినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. విద్యార్థులకు ప్రధాని మోదీ క్షమాపణ చెప్పాలి.

**విద్య పేరిట దోచుకుంటున్నారు**

మన విద్యార్థులకు ఇలా ఎందుకు జరుగుతోంది అన్నదే ప్రశ్న. భద్రతా దళాలు వారిపై ఆయుధాలు గురిపెట్టడానికి, దాడి చేయడానికి విద్యార్థులు చేసిన తప్పేంటి? వారు ఈ దేశం తమకు ఇవ్వాల్సిన వాటిని కోరుతూ శాంతియుతంగా నిరసన తెలుపుతున్నారు. న్యాయబద్ధమైన విద్యా వ్యవస్థ కావాలని అంటున్నారు. విద్యా వ్యవస్థలో లోపాల వల్ల పిల్లలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అంతులేని ఒత్తిడికి గురవుతున్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమ విద్యా వ్యవస్థల్లో ఒకటిగా పేరుగాంచిన మన విద్యా వ్యవస్థ నేడు లోపాలమయంగా మారిన సంగతి అందరికీ తెలుసు. గత దశాబ్ద కాలంలో 152 సార్లు ప్రశ్నపత్రాల లీకేజీలు జరిగాయి. కానీ, ఒక్కరికి కూడా శిక్ష పడలేదు. విద్యా వ్యవస్థ వైఫల్యం కారణంగా 7.5 కోట్ల మంది విద్యార్థులు ప్రభావితమయ్యారు. సమాజంలో ఒక వర్గం వ్యక్తులు మన విద్యా వ్యవస్థను, విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తున్నారు. మన దేశంలో కుటుంబాలు విద్య కోసం చేసే వార్షిక వ్యయం రూ.1.32 లక్షల కోట్లు. ఇది రూ.1.4 లక్షల కోట్ల విద్యా బడ్జెట్‌కు దాదాపు సమానం. విద్య పేరిట కుటుంబాలను దోచుకుంటున్నారు. దేశంలో తయారీ రంగం మూతపడింది, పరిశ్రమల్లో అవకాశాలు లేవు, కార్పొరేట్ ఉద్యోగాలు లేవు. ఇక మిగిలిన ఏకైక మార్గం ప్రభుత్వ ఉద్యోగం మాత్రమే. అవి కూడా దక్కకుండా విద్యావ్యవస్థను ధ్వంసం చేశారు" అని రాహుల్ గాంధీ నిప్పులు చెరిగారు.

**జితేంద్ర సింగ్ గురించి చర్చ అనవసరం**

కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ తనపై చేసిన వ్యాఖ్యలను రాహుల్ గాంధీ కొట్టిపారేశారు. జితేంద్ర సింగ్‌ను 'అప్రస్తుత వ్యక్తి'గా అభివరి?ణంచారు. నీట్--యూజీపై చర్చకు రాహుల్ తొలుత అంగీకరించి, తర్వాత మాట మార్చారని, ప్రధాని మోదీ రాజీనామా చేయాలంటూ పట్టుబట్టారని జితేంద్ర సింగ్ మంగళవారం ఆరోపించిన సంగతి తెలిసిందే. దీనిపై రాహుల్ బుధవారం స్పందించారు. "జితేంద్ర సింగ్ తనకు నచ్చిన ఎలాంటి విషయాన్నైనా ఊహించుకోవచ్చు. అలా ఊహించుకోవడానికి ఆయనకు పూర్తి స్వేచ్ఛ ఉంది. దాని గురించి నాకు ఎలాంటి అభ్యంతరం లేదు"అని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. కేంద్ర మంత్రి ఆరోపణల గురించి ఇప్పుడు మాట్లాడాల్సిన అవసరం లేదన్నారు. ఆయన గురించి చర్చ నిరర్థకమని పేర్కొన్నారు.

**పది రెట్లు దాడి చేసినా ఐ డోంట్ కేర్**

ప్రతి ప్రభుత్వంలోనూ నాయకత్వం మానసికంగా కుప్పకూలిపోయే సమయం వస్తుంది. ఇప్పుడు అదే జరిగింది. పోలీసులు నాతో ఎలా ప్రవర్తించారనేది నాకు అనవసరం. నేను పట్టించుకోను. నాతో ఐదు రెట్లు దారుణంగా ప్రవర్తించినా పట్టించుకోను. విద్యా వ్యవస్థపై, పత్రాల లీకేజీలను అరికట్టడంపై, పిల్లలకు చెల్లించాల్సిన ఖర్చులపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి. నా విషయంలో నచ్చింది చేసుకోండి. ఐదు రెట్లు కాదు కదా పది రెట్లు దాడి చేసినా ఐ డోంట్ కేర్. పోలీసులు నాతో ప్రవర్తించిన తీరువల్ల ఎన్నో విషయాలు నేర్చుకుంటాను. దెబ్బలు తినడం నాకు అలవాటే. అది సమస్యేమీ కాదు. ఇప్పుడంతా బాగానే ఉంది. ఒకటి రెండు దెబ్బలు తినడం పెద్ద విషయం కాదు. ఇంకా ఎన్నో దెబ్బలు తినడానికి సిద్ధంగా ఉన్నాను. పోలీసులు నన్ను ఈడ్చుకెళ్లి అక్కడి నుంచి తొలగించారు. అయితే, ఈ ప్రభుత్వాన్ని తొలగించమని నా చెవిలో చెప్పారు. ఆ భావన వారిలో ఉంది. జరిగిన దానిపై పోలీసులు కూడా సంతోషంగా లేరు. విద్యార్థులపై దాడి చేయడం దేశ భవిష్యత్తుకు వ్యతిరేకమైన నేరమని వివేకవంతులైన కొందరు పోలీసు సిబ్బంది భావిస్తున్నారు. నిరసనకారుల్లో తమ పిల్లలను చూసుకుంటున్నారు.

# సిట్ నివేదిక తర్వాతే సీఈవో నియామకం



అయోధ్య రామమందిర ధార్మిక వ్యవహారాలను పర్యవేక్షించేందుకు శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ 9 మందితో కూడిన ఓ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో అయోధ్యకు చెందిన ఐదుగురు సాధువులు, వేరే ప్రాంతాల నుంచి నలుగురు సభ్యులుగా ఉంటారు. ఈ మేరకు అయోధ్య రామాలయం విరాళాల చోరీ వ్యవహారం తర్వాత రెండోసారి సమావేశమైన ట్రస్ట్ సభ్యులు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రామాలయంలో అర్చకత్వం నిర్వహించే పూజారుల కోసం ఓ శాశ్వత శిక్షణ సంస్థను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు ట్రస్టు కోశాధికారి గోవింద్ దేవ్ గిరి వెల్లడించారు. ఈ సంస్థలో శిక్షణ పూర్తి చేసుకున్న అర్చకులకు ట్రస్ట్ ద్వారా ధ్రువపత్రాలను అందజేస్తామని తెలిపారు. ట్రస్ట్ సీఈవో పదవికి దేశవ్యాప్తంగా 5 వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయని వెల్లడించారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించేందుకు నెల రోజుల సమయం పట్టే అవకాశం ఉందని చెప్పారు. ప్రస్తుత పరిపాలనా అవసరాలను దృష్టిలో ఉంచుకుని తాత్కాలికంగా ఓ అంతర్గత కార్యదర్శిని నియమించాలని సమావేశంలో నిర్ణయించినట్లు స్పష్టం చేశారు. రామాలయ విరాళాల దుర్వినియోగానికి సంబంధించి సిట్ తుది నివేదిక ఇంకా తమకు అందలేదన్న గోవింద్ దేవ్ గిరి సిట్ నివేదిక తర్వాతే సీఈవో నియామకంపై తదుపరి నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. ధర్మకర్తల మండలి సమావేశంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

ఈ సమావేశంలోనే, శ్రావణమాసంలో వచ్చే భక్తుల కోసం చేయాల్సిన ఏర్పాట్లు, ఖాళీగా ఉన్న ధర్మకర్తల పదవుల భర్తీ సహా, పలు పరిపాలనా, ఆర్థిక సమస్యలను కూడా సమీక్షించారు. ఈ సమావేశం తర్వాత ట్రస్ట్ తాత్కాలిక ప్రధాన కార్యదర్శి కృష్ణమోహన్?, కోశాధికారి గోవింద్? దేవ్? గిరి విలేకరులతో మాట్లాడారు. "రామ మందిరానికి సంబంధించిన అన్ని మతపరమైన వ్యవహారాలను పర్యవేక్షించడానికి ఒక శాశ్వత మత కమిటీని ఏర్పాటు చేయాలని ట్రస్ట్ నిర్ణయించింది. ఈ కమిటీలో 9 మంది సాధువులు ఉంటారు. వీరిలో ఐదుగురు అయోధ్యకు చెందినవారు కాగా, నలుగురు బయటివారు ఉంటారు" అని గోవింద్ దేవ్ గిరి తెలిపారు.

**వైష్ణవ-రామానంది నిబంధనల అమలు!**

శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు సభ్యుడు, నిర్మోహి అఖాఢా అధిపతి దినేంద్ర దాస్ బుధవారం కీలక వ్యాఖ్యలు చేశారు. ఆలయ ట్రస్ట్‌లో ఖాళీగా ఉన్న మూడు స్థానాల్లో ఒక దానికి దివంగత ట్రస్టీ బిమ్లేంద్ర మోహన్ ప్రతాప్? మిశ్రా కుమారుడిని నియమించాలని కోరారు. దీనితోపాటు ఆలయ పూజా విధానాలు, ఆచారాలు కచ్చితంగా వైష్ణవ-రామానంది సంప్రదాయం ప్రకారమే జరగాలని తాను ట్రస్ట్ ముందు ప్రతిపాదించినట్లు తెలిపారు. వైష్ణవ సంప్రదాయంలోని ఈ విధానం ప్రకారం, శ్రీరాముడిని సర్వోన్నత దేవుడిగా పూజిస్తారు. ఈ సంప్రదాయం సంత్ రామానంద కాలం నుంచి వస్తోంది. అయోధ్యలోని మిగిలిన ఆలయాల తరహాలోనే ఈ రామాలయంలో కూడా రోజువారీ పూజలు, ఇతర కార్యక్రమాలు ఈ వైష్ణవ-రామానంది సంప్రదాయం ప్రకారమే జరుగుతాయి. అయితే దక్షిణ భారతదేశంలో అనుసరించే రామానుజాచార్య సంప్రదాయం ఇక్కడకు తీసుకురావడంపై కొన్ని వర్గాల నుంచి అభ్యంతరాలు వ్యక్తమైనట్లు ఆలయ వర్గాలు తెలిపాయి.

మరోవైపు మాజీ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్‌ను తిరిగి ట్రస్టులోకి తీసుకువచ్చే విషయమై ఏమైనా చర్చ జరిగిందా? అని విలేకరులు ప్రశ్నించగా, ఆ విషయంపై తనకు ఎలాంటి సమాచారం లేదని దినేంద్ర దాస్? చెప్పారు. అయితే ట్రస్ట్ తీసుకున్న ఏ నిర్ణయమైనా అందరికీ ఆమోదయోగ్యమేనని అన్నారు. అలాగే అయోధ్య రామమందిర విరాళా దుర్వినియోగం ఆరోపణల నేపథ్యంలో ప్రారంభించిన శుద్ధీకరణ ప్రక్రియ అనేది ఒక ఆచారమని, ఇది మరో రెండు మూడు రోజులపాటు కొనసాగుతుందని దాస్? చెప్పారు. "ప్రాయశ్చిత్తంగా చేస్తున్న ఈ శుద్ధీకరణ ఆచారం ఇప్పటికే సానుకూల ఫలితాలను ఇస్తోంది. మార్పులు స్పష్టంగా కనిపిస్తున్నాయి" అని చెప్పారు.

# నీట్‌పై చర్చకు విపక్షాలు పట్టు

నీట్-యూజీ ప్రశ్నపత్రం లీక్ వివాదం, నిరసనకారులపై పోలీసుల చర్య, ప్రతిపక్ష నాయకుల నిర్బంధం పార్లమెంట్ లో మరోసారి తీవ్ర దుమారం రేపింది. ఈ అంశాలపై రాజ్యసభలో రూల్ 267 కింద అన్ని కార్యక్రమాలను నిలపివేసి తక్షణ చర్చ చేపట్టాలని విపక్షాలు పట్టుబట్టాయి. అయితే ప్రభుత్వం అందుకు అంగీకరించకపోవడంతో సభలో ప్రతిష్టంభన కొనసాగుతోందని కాంగ్రెస్ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు జైరాం రమేశ్ ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు. రాజ్యసభలో ప్రతిపక్ష నేత నేతృత్వంలో పలువురు విపక్ష పార్టీల సభ్యులు రూల్ 267 కింద నోటీసు సమర్పించినట్లు జైరాం రమేశ్ తెలిపారు. జులై 20న విద్యార్థుల శాంతియుత నిరసనల సందర్భంగా పోలీసులు అధిక బలప్రయోగానికి పాల్పడ్డారనే ఆరోపణలపై చర్చ జరపాలని వారు కోరినట్లు చెప్పారు. నీట్ అంశంపై రూల్ 267 కింద చర్చ నిర్వహించేందుకు ప్రభుత్వం నిరాకరించడమే రాజ్యసభలో ప్రతిష్టంభనకు ప్రధాన కారణమని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి ఈ అంశంపై మౌనం వీడాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న డిమాండ్‌పై కూడా చర్చ జరగాలని విపక్షం కోరుతోందన్నారు. అయితే రాజ్యసభలో రూల్ 267 ప్రకారం సభలో ముందుగా నిర్ణయించిన కార్యక్రమాలను నిలిపివేసి అత్యవసర ప్రజా ప్రయోజన అంశంపై వెంటనే చర్చ చేపట్టే అవకాశం ఉంటుంది. అయితే రూల్ 176 కింద స్వల్పకాలిక చర్చ మాత్రమే నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో రూల్ 267 కిందే చర్చ జరగాలని విపక్షం పట్టుబడుతుండగా, ప్రభుత్వం మాత్రం సభా నిబంధనలకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలని చెబుతోంది. లాఠీచార్జ్, టియర్ గ్యాస్, పెల్లెట్ గన్స్, షాక్ బ్యాటన్లు, వాటర్ క్యానన్ల వినియోగంపై సభలో సమగ్ర చర్చ జరగాలని విపక్షం డిమాండ్ చేసింది. అలాగే జులై 21న లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో పాటు ఇతర విపక్ష నేతలను అదుపులోకి తీసుకున్న ఘటనపైనా వివరణ కోరింది. కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ మాట్లాడుతూ నీట్-సీబీఎస్ఈ పరీక్షల లీకేజీ అంశంపై వాయిదా తీర్మానం ద్వారా చర్చ జరగాలని అన్ని విపక్ష పార్టీలు ఏకగ్రీవంగా నిర్ణయించాయని తెలిపారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో పాటు భవిష్యత్తులో ప్రశ్నపత్రాల లీకేజీని అరికట్టేందుకు సమగ్ర కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ రామ్ గోపాల్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం చర్చకు దూరంగా పారిపోతోందని విమర్శించారు. సభ పదేపదే వాయిదా పడుతోందని, రాహుల్ గాంధీ నేతృత్వంలో జరిగిన నిరసనలకు తమ పార్టీ పూర్తి మద్దతు ఇచ్చిందని చెప్పారు.

చర్చకు సిద్ధమే: కేంద్రం

మరోవైపు ప్రభుత్వం మాత్రం నీట్? అంశంపై చర్చ నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. గత మూడు రోజులుగా చర్చకు సిద్ధమని అధికారికంగా తెలియజేస్తున్నామని చెప్పారు. అయితే ఏ నిబంధన కింద చర్చ జరపాలన్న అంశాన్ని అన్ని పార్టీల ఫ్లోర్? లీడర్లు కలిసి నిర్ణయించాలని సూచించారు. దేశ యువతకు సంబంధించిన అత్యంత కీలకమైన అంశమైనందున ఫలవంతమైన చర్చ జరగాలని ప్రభుత్వం కోరుకుంటోందన్నారు. ప్రభుత్వం తీసుకున్న చర్యలను ప్రజల ముందుకు తీసుకురావడానికి కూడా ఈ చర్చ ఉపయోగపడుతుందని వివరించారు.

## నీట్‌పై చర్చకు సిద్ధం



నీట్ అంశంపై పార్లమెంట్‌లో చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, పేపర్ లీక్‌తో సంబంధమున్న అన్ని అంశాలపై సమగ్ర చర్చకు సిద్ధంగా ఉన్నామని కేంద్ర మంత్రి జేపీ నడ్డా తెలిపారు. విపక్షాలు అడిగే ప్రశ్నలకు పార్లమెంటులో సమాధానాలు ఇస్తామన్నారు. అయితే, విపక్షాలు చీటికిమాటికి గోల్‌పోస్టు మారుస్తున్నాయని, విద్యార్థుల భవిష్యత్ గురించి తమకు పూర్తి బాధ్యత ఉందని ఆయన స్పష్టం చేశారు.

గతంలో కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో పేపర్లు లీక్ అయ్యాయని, యూపీఏ హయాంలో ఎన్నో రాష్ట్రాల్లో పేపర్లు లీక్ జరిగాయని నడ్డా వ్యాఖ్యానించారు. విద్యార్థుల అంశాన్ని రాజకీయంగా వాడుకోవటం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. కొన్ని అంశాలనే టార్గెట్‌గా చేసుకుని రాహుల్‌గాంధీ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. హిమాచల్‌ప్రదేశ్, ఝార్ఖండ్ రాష్ట్రాల్లో పేపర్లు లీక్ జరిగిందని, తెలంగాణలో ఇంటర్ పేపర్, కేరళ, తమిళనాడులో పేపర్లు లీక్ అయ్యాయని తెలిపారు. బంగాల్, కర్ణాటకలోనూ ప్రశ్నపత్రాలు లీక్ అయ్యాయని పేర్కొన్నారు. కానీ, బీజేపీ ప్రభుత్వం మాత్రం బాధ్యయుతంగా వ్యవహరిస్తోందని తెలిపారు. నీట్ ప్రశ్నపత్రం లీకేజీ ఘటనపై విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ జరుగుతున్న నిరసనల నేపథ్యంలో నడ్డా దిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో మీడియాకు వివరాలు తెలియజేశారు.

**యువతను తప్పుదోవ పట్టించడానికి విఫల ప్రయత్నాలు**

కొందరు ప్రతిపక్ష నాయకులు విద్యార్థుల్లో కోపావేశాలను సృష్టిస్తున్నారని రాజ్?నాథ్? ఆందోళన వ్యక్తం చేశారు. యువతను తప్పుదోవ పట్టించడానికి విఫల ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. పార్లమెంటులో కాకుండా వీధుల్లో సమస్యలను పరిష్కరించుకోవడానికి ప్రతిపక్షం అనుచితమైన ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ప్రజాస్వామ్య సమస్యలను చర్చించడానికి సరైన వేదిక పార్లమెంట్ భవనమని, అక్కడ ప్రతిపక్షానికి తమ అభిప్రాయాన్ని స్వేచ్ఛగా వెల్లడించే పూర్తి స్వేచ్ఛ ఉందని తెలిపారు. తమ ప్రభుత్వం కూడా యువత భావాలు, ఆందోళనలను వినడానికి సిద్ధంగా ఉందని, ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో ప్రతి అంశంపై అర్థవంతమైన చర్చ జరగాలని ప్రభుత్వం కూడా చెప్పిందన్నారు. సభ సజావుగా పనిచేసేందుకు ప్రతిపక్షాలు అనుమతించాలని కోరుతూ ఆయన తన ప్రసంగాన్ని ముగించారు. ఇదిలా ఉండగా, బుధవారం ఉదయం, ప్రతిపక్ష ఎంపీలు పార్లమెంట్ ప్రాంగణంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నల్ల దుస్తులు ధరించి నిరసన తెలిపారు. ఈ నిరసనలో లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్? యాదవ్, కాంగ్రెస్? ఎంపీ ప్రియాంక గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్నారు

నీట్-యూజీ 2026 ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై దేశ రాజధానిలో విద్యార్థుల ఆందోళనలు కొనసాగుతున్న వేళ కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రతిపక్షాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. విద్యార్థులు, యువతను రాజకీయ ప్రయోజనాల కోసం సాధనంగా ఉపయోగించేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. విద్యార్థులకు ఎలాంటి అన్యాయం జరగకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం విద్యార్థులు, యువత సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉందని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. విద్యార్థుల ప్రతి ఆందోళనను విని పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యత అని చెప్పారు. ప్రతిపక్ష నేతలు సృష్టిస్తున్న ఆగ్రహ వాతావరణం ప్రజలను, ముఖ్యంగా యువతను తప్పుదోవ పట్టించే విఫలయత్నమేనని విమర్శించారు. నీట్ ప్రశ్నపత్రం లీక్ అంశంపై చర్చకు ప్రభుత్వం మొదటి నుంచే సిద్ధంగా ఉందని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఇలాంటి అంశాలపై చర్చ జరగాల్సిన వేదిక పార్లమెంటేనని, వీధుల్లో కాకుండా సభలోనే ప్రతిపక్షాలు తమ అభిప్రాయాలను వెల్లడించాలని సూచించారు. పార్లమెంట్ సజావుగా నడిచేలా ప్రతిపక్షాలు సహకరించాలని కోరారు. నీట్-యూజీ ప్రశ్నపత్రం లీక్, విద్యార్థుల ఆందోళనలపై చర్చ చేపట్టాలంటూ ఇండియా కూటమి సభ్యులు పార్లమెంట్ ఉభయ సభల్లో నిరసన వ్యక్తం చేశారు. దీంతో లోక్‌సభ పలుమార్లు వాయిదా పడగా, రాజ్యసభ కూడా అంతరాయానికి గురైంది. అయితే ఈ అంశంపై చర్చకు ప్రభుత్వం పూర్తి సిద్ధంగా ఉందని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మరోసారి స్పష్టం చేశారు.

## ఆరు వారాల గరిష్ఠానికి ముడి చమురు



అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు మరోసారి భగ్గుమన్నాయి. బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర గత ఆరు వారాల్లో తొలిసారిగా బ్యారెల్‌కు 95 డాలర్ల మార్కును అధిగమించింది. ప్రపంచ ఇంధన మార్కెట్లో నెలకొన్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, సరఫరా సంబంధిత ఆందోళనలు, మారుతున్న డిమాండ్ పరిస్థితులే ఈ ధరల పెరుగుదలకు ప్రధాన కారణాలని మార్కెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యంగా మధ్యప్రాచ్యంలో నెలకొన్న పరిణామాలు, ప్రధాన చమురు ఉత్పత్తి దేశాలు ఉత్పత్తిలో సర్దుబాట్లు చేయడం వంటివి ధరల పెరుగుదలకు దారితీశాయి. ఇది చమురు మార్కెట్లలో మళ్లీ అస్థిరతను సూచిస్తోందని నిపుణులు పేర్కొంటున్నారు. ఇరాన్ మిలిటరీ స్థావరాలపై అమెరికా వైమానిక దాడులు కొనసాగిస్తుండటంతో, ప్రతిగా ఇరాన్ కూడా బహ్రెయిన్, కువైట్, జోర్డాన్‌లోని అమెరికా సైనిక స్థావరాలపై దాడులకు పాల్పడుతోంది. దీనికి తోడు యెమెన్‌కు చెందిన హూతీ తిరుగుబాటుదారులు సౌదీకి సంబంధించిన నౌకలను దిగ్బంధనం చేస్తామని హెచ్చరించడంతో, ఆయిల్ ట్యాంకర్లు తమ రవాణా మార్గాలను మార్చుకుంటున్నాయి. ముడి చమురు ధరల పెరుగుదల ప్రపంచవ్యాప్తంగా ద్రవ్యోల్బణం, రవాణా ఖర్చులపై నేరుగా ప్రభావం చూపే అవకాశం ఉంది. ఇంధనం దిగుమతులపై ఆధారపడిన దేశాల ఆర్థిక వ్యవస్థలకు ఇది సవాలుగా మారనుంది. ఈ నేపథ్యంలో వివిధ దేశాలు ప్రభుత్వాలు, పారిశ్రామిక వర్గాలు మార్కెట్ కదలికలను నిశితంగా గమనిస్తున్నాయి. రానున్న రోజుల్లో ఒపెక్ం దేశాలు తీసుకోబోయే నిర్ణయాలు, అంతర్జాతీయ ఆర్థిక సంకేతాలపై చమురు ధరల గమనం ఆధారపడి ఉంటుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## విద్యార్థుల నిరసనలు ఉధృతం

**న్యూఢిల్లీ** నీట్ పేపర్ లీకేజీని నిరసిస్తూ, విద్యా వ్యవస్థలో సంస్కరణలు తేవాలనే డిమాండ్‌తో బుధవారం దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో విదార్థి సంఘాలు, విపక్షాలు ఆందోళనలు నిర్వహించాయి. జంతర్ మంతర్‌లో సీజేపీ బుధవారం కూడా తన దీక్షను కొనసాగించింది. అయితే దీక్షాస్థలి వద్ద విద్యార్థులకు, పోలీసులకు మధ్య బుధవారం రాత్రి ఘర్షణ జరిగింది. సీజేపీ ఆందోళనకారులు భద్రతా సిబ్బందిపై రాళ్లు రువ్వగా, వారిని చెదరగొట్టడానికి పోలీలసులు టియర్ గ్యాస్‌ను ప్రయోగించారు. కొంతమంది కర్రలు ధరించి భద్రతా సిబ్బందిపై దాడి చేస్తున్న దృశ్యాలు వైరల్‌గా మారాయి.

**బీహార్‌లో విద్యార్థులపై లాఠీ చార్జి**

లీకేజీ బాధ్యులను శిక్షించాలని, విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న డిమాండ్లతో బీహార్, యూపీ, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, మహారాష్ట్ర, పంజాబ్ రాష్ట్రాల్లో ఆందోళనలు చేపట్టారు. బీహార్‌లోని పట్నాలో లోక్‌భవన్‌కు ర్యాలీ నిర్వహించడానికి ప్రయత్నించిన విద్యార్థులపై లాఠీ చార్జి, వాటర్ క్యానన్లు, టియర్ గ్యాస్‌ను ప్రయోగించారు. మహారాష్ట్రలోని ముంబైలో ఆందోళన చేస్తున్న విద్యార్థులను పోలీసులు ఈడ్చుకుంటూ తీసుకు వెళ్లి వాహనాలు ఎక్కించారు.

## సంపాదకీయం

# దాతృత్వ స్వావలంబన!

గత దశాబ్ద కాలంలో భారత దాతృత్వ రంగం అనూహ్యంగా మారింది. విదేశీ విరాళాలపై ఆధారపడిన కాలంనుంచి, స్వదేశీ కుటుంబ దాతృత్వం, కార్పొరేట్ సామాజిక బాధ్యత, వ్యక్తిగత విరాళాలు ప్రధాన శక్తిగా మారే దశకు దేశం చేరుకుంది. నేడు దేశీయ దాతృత్వం వార్షిక విదేశీ విరాళాల కంటే ఎన్నో రెట్లు అధికంగా ఉంది. మ్యూచువల్ ఫండ్స్, సిప్‌లు, యూపీఐ ద్వారా కోట్లాది భారతీయులు ఆర్థిక వ్యవస్థలో భాగస్వాములవుతున్న నేపథ్యంలో, విదేశీ విరాళాల నియంత్రణ చట్టం (ఎఫ్‌సీఆర్‌ఏ) చుట్టూ నడుస్తున్న చర్చను కేవలం విదేశీ నిధుల వివాదంగా కాక, భారత్ స్వావలంబన దాతృత్వంవైపు వేస్తున్న అడుగుగా చూడాలి. బహిరంగ జీవితాన్ని ప్రభావితం చేసే సంస్థల్లోకి ప్రవహించే విదేశీ మూలధనాన్ని నియంత్రించే హక్కు, బాధ్యత ప్రతి సార్వభౌమ దేశానికీ ఉంటుంది. ఇది భారత్‌కు మాత్రమే పరిమితమైనది కాదు, ప్రజాస్వామ్య వ్యతిరేకమైనదీ కాదు. అమెరికా ఫారా చట్టం కింద పారదర్శకతను తప్పనిసరి చేస్తుంది, ఆస్ట్రేలియా, పలు యూరోపియన్ దేశాలు కూడా ఇలాంటి నియంత్రణ వ్యవస్థలనే అమలు చేస్తున్నాయి. కాబట్టి చర్చించాల్సింది విదేశీ నిధులను నియంత్రించాలా? వద్దా? అన్నది కాదు, ఆ నియంత్రణ ఎంత సమతూకంగా, సమర్థంగా అమలవుతోందన్నదే అసలు ప్రశ్న. వాస్తవానికి, ఎఫ్‌సీఆర్‌ఏ నిబంధనలు కఠినతరం కావడంవల్ల భారత అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడ్డాయన్న అభిప్రాయం బలంగా ఉన్నా, లెక్కలు మరో మాట చెబుతున్నాయి. నీతి ఆయోగ్ ఎన్జీవో దర్పణ్ పోర్టల్‌లో సుమారు ఆరు లక్షల స్వచ్ఛంద సంస్థలు నమోదై ఉండగా, వాటిలో 14,500 సంస్థలకు మాత్రమే యాక్టివ్ ఎఫ్‌సీఆర్‌ఏ నమోదు ఉంది. అయినప్పటికీ గత దశాబ్దంలో విదేశీ విరాళాలు రెట్టింపయ్యాయి. పది వేల కోట్లనుంచి దాదాపు రూ.22 వేల కోట్లకు చేరాయి. అంటే, స్వచ్ఛంద రంగం విదేశీ నిధుల కొరతతో అలమటించలేదన్నది స్పష్టం.

అసలైన మార్పు దేశీయ దాతృత్వంలోనే కనిపిస్తోంది. బెయిన్-దాస్రా ఇండియా ఫిలాంత్రోపీ రిపోర్ట్ 2026 ప్రకారం, దేశీయ ప్రైవేటు దాతృత్వం ఏటా రూ.1.18 లక్షల కోట్లకు పైగా చేరింది. విదేశీ విరాళాలకంటే ఐదు రెట్లు ఎక్కువ. కొత్తతరం సంపన్నులు తమ సంపదను సమాజానికి తిరిగి ఇవ్వడాన్ని 'వెల్త్ స్టీవార్డ్‌షిప్'లో భాగంగా చూస్తుంటే, కుటుంబ దాతృత్వం రెండంకెల వృద్ధి రేటుతో విస్తరిస్తోంది. దీంతో భారత దాతృత్వ కేంద్రబిందువు నిశ్శబ్దంగా స్వదేశానికి మళ్లింది. అయితే, ఈ పరివర్తన కాలంలో కొన్ని సంస్థలు ఇబ్బందులు ఎదుర్కొన్నాయన్న వాస్తవాన్ని విస్మరించలేం. నమోదు పునరుద్ధరణల్లో జాప్యం, సుదీర్ఘ ప్రాసెసింగ్ సమయం, కొన్ని సందర్భాల్లో నమోదు రద్దు వంటి కారణాలతో విద్య, ఆరోగ్యం, జీవనోపాధి, గ్రామీణాభివృద్ధి రంగాల్లో పనిచేస్తున్న సంస్థల కార్యకలాపాలు దెబ్బతిన్నాయి. ఇది మొత్తం రంగానికి వర్తించే విషయం కాకపోయినా, ప్రభావితమైన సంస్థల కష్టాన్ని గుర్తించాల్సిన అవసరం ఉంది. ఈ పరివర్తన సందర్భంగా రంగంలోని అసమాన సంసిద్ధత కూడా బయటపడింది. కొన్ని సంస్థలు ఆదర్శవంతమైన పాలనా ప్రమాణాలతో పనిచేస్తుండగా, మరికొన్ని నిర్లిప్తంగా మారాయి లేదా వాటి డాక్యుమెంటేషన్ ప్రమాణాలు పెరుగుతున్న అంచనాలకు తగ్గట్టుగా ఎదగలేదు. గత మూడు దశాబ్దాల్లో భారత కార్పొరేట్ రంగం ఇలాంటి పరిణామాన్నే ఎదుర్కొంది. మొదట్లో కఠినమైన గవర్నెన్స్ ప్రమాణాలు భారంగా అనిపించినా, చివరికి అవే పెట్టుబడిదారుల విశ్వాసాన్ని చూరగొన్నాయి. సామాజిక రంగం కూడా అదే బాటలో నడవగలదు. దాతృత్వానికి ధనం ఇంధనమైతే, విశ్వాసమే దాని కరెన్సీ. నియంత్రణ లక్ష్యం మరింత కఠినంగా మార్చడం కాదు, మెరుగ్గా మార్చడం అయివుండాలి. పరిపాలనాపరమైన చిన్న పొరపాటుకు, మోసానికి ఒకే శిక్ష విధించకూడదు. లోపాలను ఎత్తిచూపే నోటీసులు, సరిదిద్దుకోవడానికి నిర్దిష్ట గడువులు, స్వతంత్ర అప్పీలేట్ వ్యవస్థ వంటి నిర్మాణాత్మక ప్రక్రియ ద్వారా చట్టం లక్ష్యాన్ని కాపాడుకుంటూనే, నిజాయితీగా పనిచేసే సంస్థలకు అనవసర ఇబ్బందులు తప్పించవచ్చు. కొత్తగా ప్రవేశపెట్టిన ఎఫ్‌సీఆర్‌ఏ 2.0 వేదిక ఇందుకు నిజమైన అవకాశాన్ని కల్పిస్తోంది.

అయితే ఎఫ్‌సీఆర్‌ఏ పరిపాలనను సరిదిద్దడం సమస్యలో సగం మాత్రమే పరిష్కరిస్తుంది. అసలైన లక్ష్యం 'ఆత్మనిర్భర' దాతృత్వ వ్యవస్థను నిర్మించడం. దాతృత్వాన్ని జాతీయ ప్రాధాన్యతగా చాటిచెప్పే విధంగా భారత పన్ను వ్యవస్థ ఇంకా రూపొందలేదు. సెక్షన్ 80జీ కింద మినహాయింపులు సాధారణంగా విరాళంలో సగానికే పరిమితం. సింగపూర్ 250 శాతం మినహాయింపు ఇస్తుండగా, బ్రిటన్, అమెరికా కూడా తమ దాతలకు ప్రోత్సాహకాలిస్తున్నాయి. భారత్ వీటిని యథాతథంగా అనుకరించాల్సిన అవసరం లేదు, కానీ 80జీ మినహాయింపును 100 శాతానికి పెంచడం, గరిష్ఠ పరిమితిని 25 శాతానికి పెంచడం ఖజానాపై పెద్దగా భారం పడకుండానే దీర్ఘకాలిక సామాజిక మూలధన ప్రవాహాన్ని గణనీయంగా మెరుగుపరుస్తుంది. మొదటి తరం వ్యాపారవేత్తలు తమ సంపదను ఎక్కువగా ఈక్విటీ రూపంలో కలిగి ఉంటారు కాబట్టి, తగిన రక్షణ చర్యలతో లిస్టెడ్ షేర్ల రూపంలో విరాళాలిచ్చే విధానం దేశీయ దాతృత్వ మూలధనాన్ని వెలికితీసే శక్తిమంతమైన మార్గంగా మారగలదు. దీర్ఘకాలిక దృష్టితో చూస్తే, 22 కోట్లకు పైగా డీమ్యాట్ ఖాతాలు, విస్తృత సిప్ పెట్టుబడులు, ప్రతి జేబులోనూ యూపీఐ అందుబాటులో ఉన్న నేపథ్యంలో, సామూహిక భాగస్వామ్యానికి అవసరమైన మౌలిక సదుపాయాలు ఇప్పటికే సిద్ధంగా ఉన్నాయి. విశ్వసనీయమైన డిజిటల్ వేదికల ద్వారా నెలకు కొద్ది మొత్తమైనా విరాళమిచ్చినా, కోట్లాది పౌరులు దేశ సామాజిక సమస్యల పరిష్కారంలో చురుకైన భాగస్వాములవుతారు. సోషల్ స్టాక్ ఎక్స్ఛేంజ్, భారత ఆర్థిక మార్కెట్లు మూలధనం కోసం చేసిన పనినే సామాజిక మూలధనం కోసం చేయగలదు. భారత పౌరులు, సంస్థలు తమ దేశ సామాజిక సమస్యలకు తామే నిధులు సమకూర్చినప్పుడు, మూలధనంతో పాటు గవర్నెన్స్, ఆలోచనలు, జవాబుదారీతనం కూడా సాధ్యం. పరిశోధన, ఆవిష్కరణల వంటి రంగాల్లో విదేశీ దాతృత్వం ఇకపైనా కీలకంగానే ఉంటుంది, కానీ భారత్ అభివృద్ధి చెందిన దేశ హోదావైపు అడుగులు వేస్తున్న తరుణంలో అది పూరకంగా మాత్రమే ఉండాలి. చివరిగా, లక్ష్యం కేవలం విదేశీ దాతృత్వాన్ని సమర్థంగా నియంత్రించడం మాత్రమే కాదు -సామాజిక పరివర్తనలో అత్యధిక భాగం భారతీయులే నిధులు సమకూర్చి, నడిపించి, సొంతం చేసుకునే దేశాన్ని నిర్మించడం. అదే ఆత్మనిర్భర దాతృత్వ వ్యవస్థ వాగ్దానం!!

### పనికొచ్చే పలుకు



# అదీ.. అసలైన సార్థక జీవనం

"జీవిత పరమార్థం కేవలం సంతోషంగా ఉండటం మాత్రమే కాదు, ఇతరులకు ఉపయోగపడటం, గౌరవంగా బతకడం, కరుణ కలిగి ఉండటమే నిజమైన జీవితం"

మనిషి పుట్టినప్పటి నుంచి వెంటాడే ఒకే ఒక్క ఆరాటం -సంతోషం. చదువు, ఉద్యోగం, డబ్బు, పేరు ప్రతిష్ఠలు -వీటన్నింటి వెనుక అంతిమ లక్ష్యం ఆనందంగా ఉండటమేనని అనుకుంటాం. కానీ ఆధునిక జీవన విధానం నేర్పిన ఒక పెద్ద అపోహ -సంతోషమే జీవిత పరమార్థం అనుకోవడం. వాస్తవానికి, కేవలం సంతోషం కోసం పరుగెత్తే మనిషి, ఆ సంతోషాన్ని ఎప్పటికీ పూర్తిగా అందుకోలేడు. ఎందుకంటే సంతోషం అనేది ఒక తాత్కాలిక భావన, ఒక క్షణికమైన అనుభూతి. దాన్ని వెంటాడితే అది మరింత దూరం జరుగుతుంది. అదే సమయంలో, ఇతరులకు ఉపయోగపడటం, గౌరవంగా జీవించడం, హృదయంలో కరుణను నింపుకోవడం -ఇవి శాశ్వతమైన సంతృప్తిని ఇచ్చే మూలాలు.

నేటి జీవనశైలిని పరిశీలిస్తే, మనం ఎంత బిజీగా ఉన్నా, ఎంత సంపాదిస్తున్నా, లోలోపల ఒక వెలితి కనిపిస్తుంది. దీనికి కారణం మనం జీవితాన్ని కేవలం 'నా కోసం' అనే కోణంలో మాత్రమే చూడటం. ఉద్యోగంలో ఎదగాలి, ఇల్లు కొనాలి, కారు కొనాలి, పేరు తెచ్చుకోవాలి -ఇవన్నీ వ్యక్తిగత లక్ష్యాలే. ఇవి తప్పు కాదు, కానీ ఇవే జీవితం మొత్తం అయితే, మనిషి లోపల ఒంటరితనం ఏర్పడుతుంది. ఎందుకంటే మనిషి సామాజిక జీవి. అతని మనసుకు నిజమైన శాంతి లభించేది, తనకోసం తాను బతికినప్పుడు కాదు.. మరొకరి జీవితంలో వెలుగు నింపినప్పుడు. ఒక చిన్న సాయం, ఒక ఓదార్పు మాట, ఒక నిస్వార్థ చేయూత -ఇవి ఇచ్చే తృప్తి, ఎంత సంపాదించినా రావు.

గౌరవంగా బతకడం అంటే కేవలం సమాజంలో గుర్తింపు పొందడం కాదు. తనను తాను గౌరవించుకుంటూ, ఇతరులను గౌరవిస్తూ, నిజాయితీగా, నిబద్ధతతో జీవించడం. ఈ రోజుల్లో విజయం సాధించడానికి షార్ట్‌కట్‌లు వెతికే ధోరణి పెరుగుతోంది. కానీ ఏ మార్గంలో సాధించినా, అది గౌరవప్రదంగా లేకపోతే, ఆ విజయం లోపల ఖాళీగానే మిగిలిపోతుంది. మనం చేసే పనిలో నిజాయితీ ఉన్నప్పుడు, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నప్పుడు, ఎదుటివారిని మోసం చేయకుండా బతికినప్పుడు మాత్రమే, రాత్రి పడుకునే ముందు మనసు ప్రశాంతంగా ఉంటుంది.

ఇక కరుణ -ఇది మనిషిని మనిషిగా నిలబెట్టే అసలైన లక్షణం. పోటీ ప్రపంచంలో, అందరూ తమ లక్ష్యాల వైపే పరుగెడుతున్న వేళ, ఆగి ఒకసారి పక్కవారి బాధను అర్థం చేసుకోవడం, వారి స్థానంలో నిలబడి ఆలోచించడం అరుదైన గుణంగా మారిపోయింది. అయితే ఇదే గుణం మనిషి జీవితానికి నిజమైన అర్థాన్ని ఇస్తుంది. ఒక వృద్ధురాలికి రోడ్డు దాటించడం, ఒక అపరిచితుడికి దారి చూపడం, కష్టాల్లో ఉన్న స్నేహితుడికి ఓదార్పుగా నిలవడం -ఇలాంటి చిన్న చిన్న కరుణ చర్యలే, జీవితాన్ని అర్థవంతం చేస్తాయి.

కాబట్టి, జీవితాన్ని కేవలం సంతోషం వెతుక్కునే ప్రయాణంగా కాక, సేవ, గౌరవం, కరుణ కలబోసిన ఒక అర్థవంతమైన ప్రయాణంగా మలచుకోవాలి. అప్పుడు సంతోషం మనం వెతుక్కోవాల్సిన అవసరం ఉండదు - అది దానంతటదే మన వెంట నడుస్తుంది.

# ..వేచిచూస్తున్న యవ్వనం!?

**భారత సంతానోత్పత్తి రేటు రెండుకు స్థిరపడింది. -ఇది సంక్షోభం కాదు, ఎంపిక స్వేచ్ఛ సాధించిన ఫలితం. యువత కుటుంబాన్ని వద్దనుకోవడం లేదు, తగిన పరిస్థితుల కోసం వేచిచూస్తున్నారు. డబ్బు, గృహవసతి, ఉద్యోగ భద్రత -వారి సందేహాలన్నీ ఆచరణాత్మకమైనవే. సంరక్షణ భారం మహిళలపైనే ఎక్కువ, అందుకే కెరీర్-కుటుంబం మధ్య నిత్య పోరాటం. 25.5 కోట్ల యువ భారతం ముందు ఇప్పుడు ఒకే ప్రశ్న -ఈ అవకాశపు కిటికీని అందుకోగలమా?**



భారతదేశంలో ఒక అమ్మమ్మను -తనకాలం నుంచి ఇప్పటికి ఏం మారిందని చెప్పమంటే, ఆమె సంతానోత్పత్తి గురించి మాట్లాడదు. కళాశాల చదువు పూర్తి చేసి, నగరంలో ఉద్యోగం సంపాదించి, కుటుంబం ప్రారంభించడానికి తొందరపడని తన మనవరాలి గురించి చెబుతుంది. అందులో గర్వం, ఆందోళన రెండూ కలగలిపి ఉంటాయి. గణాంకాలు కూడా ఇదే విషయాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ఈ ఏడాది ప్రపంచ జనాభా దినోత్సవం (జులై 11) సందర్భంగా, ఐక్యరాజ్యసమితి జనాభా నిధి (యూఎన్‌ఎఫ్‌పీఏ) విడుదల చేసిన 'డెమోగ్రాఫిక్ ఫ్యూచర్స్ సర్వే' 73 దేశాల్లో లక్షకు పైగా యువతను సర్వే చేసిన అతిపెద్ద అధ్యయనం. యువత భాగస్వామ్యాన్ని, కుటుంబాన్ని కోరుకుంటున్నారా? లేదా? అన్నది కాదు, వారికి, ఆ లక్ష్యానికి మధ్య అడ్డంకులు ఏమిటని సర్వే ప్రశ్నించింది. ఈ ఏడాది భారత ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ 'గర్భధారణల సమయ నిర్ధారణ, అంతరం' (హెచ్‌టీఎస్‌పీ) అనే థీమ్‌ను ఎంచుకోవడం గమనార్హం. ప్రతి జనాభా గణాంకం వెనుక ఉండేది ఎంపిక స్వేచ్ఛేనన్న వాస్తవాన్ని ఇది గుర్తుచేస్తుంది. భారత సంతానోత్పత్తి రేటు మహిళకు ఇద్దరు పిల్లలకు స్థిరపడింది. ఇది భర్తీస్థాయి 2.1 కంటే తక్కువ. కొందరు దీన్ని 'జననాల క్షీణత' లేదా 'జనాభా సంక్షోభం'గా అభివర్ణించవచ్చు. కానీ యూఎన్‌ఎఫ్‌పీఏ దృష్టిలో ఇది ఆందోళనకరమైన సంకేతం కాదు, బాలికల విద్య, జాతీయ ఆరోగ్య మిషన్, గర్భనిరోధక ఎంపికలు, ప్రసూతి ఆరోగ్య సేవల విస్తరణలో దశాబ్దాలుగా ప్రభుత్వం చేసిన నిరంతర పెట్టుబడికి ఫలితం. 18 ఏళ్లలోపే వివాహమైన యువతుల వాటా గత కొన్నేళ్లలో 23.3 శాతంనుంచి 20.1 శాతానికి తగ్గింది. ఇది భారత సంస్థలు గర్వించదగ్గ విధాన విజయం.

అయితే గణాంకాలు ఒకేసారి ఎన్నో కథలు చెబుతాయి. మంచి కథ దగ్గరే ఆగిపోతే, యువ భారతం చెప్పదలచుకున్నది వినిపించకుండా పోతుంది. యువతను నేరుగా అడిగితే, వారిలో చాలామంది తమ ముందు తరాలు కోరుకున్నదే కోరుకుంటున్నారు. దేశవ్యాప్తంగా పదిమంది మహిళల్లో నలుగురు, ముగ్గురు పురుషుల్లో ఒకరు ఇద్దరు పిల్లలే తమ ఆదర్శ కుటుంబ పరిమాణమని అంటున్నారు. వేర్వేరు దేశాల్లో కూడా ఇదే సర్వే ఇలాంటి పోకడనే గుర్తించింది. యువత కుటుంబ జీవితం నుంచి వెనుదిరగడం లేదు, దాన్ని నిర్మించుకునేందుకు తగిన పరిస్థితులు ఉన్నాయా? అని ప్రశ్నిస్తున్నారు. మరి ఇక్కడ ఈ సంకోచం ఎందుకు? యువ దంపతులను వారికి, వారు ఊహించుకునే జీవితానికి మధ్య అడ్డంకి ఏమిటని అడిగితే, సమాధానాలు దాదాపు ఆచరణాత్మకంగానే ఉంటాయి. పదిమందిలో నలుగురు ముందుగా డబ్బు సమస్యనే ప్రస్తావిస్తారు. తర్వాత గృహవసతి, ఉద్యోగ భద్రత సమస్యలు. ఆఖరున, 'మన పిల్లలను ఎంత బాగా చూసుకోగలం' అనే సాదాసీదా, మానవీయమైన ఆందోళన కూడా వ్యక్తమవుతుంది. ఈ చివరి ప్రశ్న భారం ఒక వర్గంపైనే ఎక్కువగా పడుతోంది. భారతదేశంలో యువతులు రోజుకు ఐదు గంటలకు పైగా వేతనరహిత గృహకృత్యాలు, సంరక్షణ పనుల్లో గడుపుతుండగా, యువకులు కేవలం అరగంట మాత్రమే వెచ్చిస్తున్నారు. ప్రతి వందమంది యువతుల్లో 15మంది మాత్రమే వేతన ఉద్యోగాల్లో ఉండగా, యువకుల్లో ఇది 55గా ఉంది. ఇవి కేవలం సంఖ్యలు కావు; సామర్థ్యం ఉన్న ఎంతోమంది యువతులు ఉద్యోగానికి, కుటుంబానికి మధ్య ఎంపిక చేసుకోవాల్సి రావడానికి కారణాన్ని ఇవి వివరిస్తాయి. వాస్తవానికి ఎవరూ అలాంటి ఎంపిక చేసుకోవాల్సిన అవసరమే ఉండకూడదు.

పాత ఆందోళనలపై ఇప్పుడు కొత్త భయం కూడా చేరింది. వాతావరణ మార్పు తమ జీవితాలను దెబ్బతీస్తోందని దాదాపు యువత అంతా చెబుతుండగా, తమ మనశ్శాంతిని అది ప్రభావితం చేస్తోందని సగంమంది అభిప్రాయపడ్డారు. యుద్ధాలు, ఆర్థిక అభద్రత, పర్యావరణ ముప్పు గురించి ఏకకాలంలో తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన యువ భారతీయుల నిష్పత్తి, ప్రపంచంలోనే అత్యధిక స్థాయిల్లో ఒకటిగా ఉంది. అధిక యువత నిరుద్యోగం, అనేక భారతీయ కుటుంబాల్లో ఇప్పుడిప్పుడే మొదలవుతున్న మానసిక ఆరోగ్య చర్చను కూడా కలిపి చూస్తే, పూర్తి చిత్రం స్పష్టమవుతుంది. ఇది తల్లిదండ్రులు కావడాన్ని తిరస్కరిస్తున్న తరం కాదు, తాము నిర్మించుకోబోయే పునాది స్థిరంగా ఉందా? అని సహేతుకంగా ప్రశ్నిస్తున్న తరం. రాష్ట్రాల మధ్య అసమానతలు కూడా భారత్‌లో స్పష్టంగా కనిపిస్తున్నాయి. బిహార్ సంతానోత్పత్తి రేటు 2.7గా ఉండగా, సిక్కిం రేటు కేవలం 1.0. కేరళ, ఢిల్లీ, తమిళనాడు వంటివి ఎప్పుడో భర్తీస్థాయి కంటే దిగువకు చేరుకోగా, బిహార్, ఉత్తరప్రదేశ్, జార్ఖండ్‌వంటి రాష్ట్రాలు ఇంకా ఆ దశకు చేరుకుంటున్నాయి. ఈ వ్యత్యాసాలు, భారత జనసంఖ్యా పరివర్తన వేర్వేరు వేగాలతో సాగుతోందని, ఒకే జాతీయ విధానం అన్ని రాష్ట్రాల వాస్తవికతలను పరిష్కరించలేదని స్పష్టం చేస్తున్నాయి. యువత ఆకాంక్షలకు ప్రతిస్పందించే క్రమంలో, నాణ్యమైన, సరసమైన, అందుబాటులో ఉండే శిశు సంరక్షణ కేంద్రాలు, సంరక్షణ బాధ్యతలను సమానంగా పంచుకునే కుటుంబాలు, స్థిరమైన గౌరవప్రదమైన ఉపాధిలో నిరంతర పెట్టుబడి, వాతావరణ ఆందోళనతో సహా యువత మానసిక ఆరోగ్యంపై మరింత శ్రద్ధ అవసరం. తల్లిదండ్రుల సెలవులు, అనువైన పని వేళలు, కుటుంబ అనుకూల కార్యాలయ వాతావరణం కల్పించడం ద్వారా ప్రైవేటు రంగం కూడా కీలక పాత్ర పోషించగలదు. జనాభా గణాంకాలను సేకరించడంలో, విధాన నిర్ణయాలకు ఆధారంగా వాటిని ఉపయోగించడంలో ఐక్యరాజ్యసమితి వ్యవస్థలో యూఎన్‌ఎఫ్‌పీఏకు ప్రత్యేక పాత్ర ఉంది. 15నుంచి 24 ఏళ్ల మధ్య వయసున్న 25.5 కోట్ల మంది యువతతో భారత్, ఏ దేశమూ ఇంతవరకూ చూడని అతిపెద్ద తరాన్ని కలిగి ఉంది. ఇదే భారత జనాభా వరం, ఎప్పటికీ తెరిచే ఉండని ఒక అవకాశపు కిటికీ. ఈ తరం తన సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగించుకోగలదా? లేదా? అన్నది, ఆ కిటికీ మూసుకుపోకముందే మనం తీసుకునే నిర్ణయాలపైనే ఆధారపడి ఉంటుంది. యువ భారతీయులు కుటుంబ భావన నుంచి దూరం జరగడం లేదు -దానికి పూర్తిగా అవును అని చెప్పగలిగే పరిస్థితుల కోసం వేచి చూస్తున్నారు! ■



వయసు పెరిగే కొద్దీ శరీరం మారుతుంది, కానీ నెపమంతా వయసుపైనే వేయడం సరికాదు. హార్మోన్లనూ, మెటబాలిజాన్నీ నిందించే ముందు, మనం ఎంత కదులుతున్నామో, ఏం తింటున్నామో ఒకసారి ఆలోచించాలి. కదలిక తగ్గినప్పుడు శరీరం బద్ధకిస్తుంది, ప్రొటీన్ లోపించినప్పుడు కండరం కరిగిపోతుంది. నిజమైన మార్పు రావాలంటే వయసును నిందించడం మాని, జీవనశైలిని సరిదిద్దుకోవాలి. ఒంట్లో వచ్చే ప్రతి మార్పుకూ కారణం బయట వెతకనవసరం లేదు, కొన్నిసార్లు అది మన అలవాట్లలోనే దాగి ఉంటుంది. చిన్న క్రమశిక్షణే పెద్ద ఫలితాన్నిస్తుంది.

-మహాదేవ

### వింతల్లో వింతలు

# వామ్మో! మనుషుల కోసం ఫ్రిజ్



జపాన్‌లో వేసవి వేడిమి ప్రాణాంతకంగా మారుతోంది. జులై 15న ఒక్కరోజే టోక్యోలో 48మంది వడదెబ్బతో ఆసుపత్రుల పాలయ్యారు. దీంతో ఎన్‌డీఆర్‌ఎస్ అనే రిఫ్రిజిరేషన్ కంపెనీ 'డో హియెమోన్ బాక్స్' పేరుతో వినూత్న పరికరాన్ని రూపొందించింది. దీన్ని నెటిజన్లు 'మనుషుల ఫ్రిజ్'గా పిలుస్తున్నారు. గాజు తలుపుతో కూడిన ఈ మెటల్ బాక్స్‌లో కూర్చుంటే, తల, మెడ, భుజాలపై 5 డిగ్రీల చల్లని గాలి వీస్తుంది. లోపల 15 డిగ్రీల ఉష్ణోగ్రత స్థిరంగా ఉంటుంది. పది నిమిషాలు కూర్చుంటే శరీర ఉష్ణోగ్రత తగ్గి, అలసట తగ్గుతుందని కంపెనీ చెబుతోంది. 20 నిమిషాల్లో ఆటోమేటిక్‌గా ఆగిపోతుంది. దీని ధర 9,200 డాలర్లు (సుమారు రూ.7.7 లక్షలు). ప్రస్తుతం కంపెనీలు, ప్రభుత్వ కార్యాలయాల కోసం మాత్రమే అందుబాటులో ఉంది.

# టార్గెట్ టాప్ 5.. నేటి నుంచే కామన్వెల్త్ గేమ్స్

**74 దేశాల నుంచి 3 వేల మంది అథ్లెట్ల పోటీ..**

**బాక్సింగ్, అథ్లెటిక్స్, వెయిట్‌లిఫ్టింగ్‌పై భారత్ ఆశలు**

**10 ఆటలకు కుదించడంతో కళతప్పిన మెగా ఈవెంట్**

**గ్లాస్గో :** మల్టీ స్పోర్టింగ్ ఈవెంట్లలో భారత్ పతకాల మోత మోగించే ప్రతిష్టాత్మక క్రీడోత్సవం కామన్వెల్త్ గేమ్స్. గత రెండు దశబ్దాల నుంచి ప్రతీ ఎడిషన్‌లో మన దేశం టాప్-5లో నిలుస్తూ వస్తోంది. కానీ, స్కాట్లాండ్‌లోని గ్లాస్గో వేదిక 13వ ఎడిషన్ కామన్వెల్త్ గేమ్స్ గురువారం మొదలవుతుండగా మన అథ్లెట్లలో మునుపటి సందడి కనిపించడం లేదు. ఒకప్పుడు బ్రిటీష్ పాలనలో ఉన్న 74 కామన్వెల్త్ దేశాల నుంచి 3 వేల మంది క్రీడాకారులు ఈ మెగా ఈవెంట్‌కు రెడీ అయినా.. పెద్దగా హంగామా లేదు. ఈసారి పోటీల సంఖ్య సగానికి తగ్గిపోవడమే అందుకు కారణం. ఆస్ట్రేలియాలోని విక్టోరియా రాష్ట్రం ఆర్థిక కారణాలతో ఆతిథ్య హక్కులను వదులకోవడంతో గ్లాస్గో నగరం నాలుగు వేదికల్లో 10 ఆటలతోనే ఈ కావన్వెల్త్‌ను కానిచ్చేస్తోంది. ఇందులో ఆరు క్రీడాంశాల్లో పారా గేమ్స్ కూడా జరగనున్నాయి. ఆటల సంఖ్య తగ్గడంతో తన టాప్-5 హోదాను నిలబెట్టుకోవడానికి భారత్ బాక్సింగ్, వెయిట్‌లిఫ్టింగ్, అథ్లెటిక్స్ క్రీడాకారులపై ఆధారపడుతోంది. 1994 తర్వాత అతి తక్కువ ఆటలో జరుగుతున్న తాజా ఎడిషన్‌లో మనదేశం మొత్తంగా 125 మంది అథ్లెట్లతో బరిలోకి దిగుతోంది. తొలి రోజు భారత్ లాన్‌బౌల్స్‌లో పోటీ పడనుంది. రాత్రి 10.30 నుంచి ఒవో హైడ్రో స్టేడియంలో గేమ్స్ ప్రారంభోత్సవం జరుగుతుంది.

**భారత పతకాలపై ప్రభావం**

అటు ఆటలు, ఇటు బడ్జెట్ తగ్గడంతో కామన్వెల్త్ గేమ్స్ ఉనికిని కోల్పోయే ప్రమాదం కనిపిస్తుండగా.. 2002 నుంచి ప్రతి ఎడిషన్‌లోనూ టాప్-5లో నిలుస్తూ వస్తున్న భారత్‌కు ఈసారి కఠిన పరీక్ష ఎదురుకానుంది. భారత్‌కు పతకాలు దక్కే రెజ్లింగ్, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, షూటింగ్‌క్రీడలు లేకపోవడం పెద్ద లోటుగా మారింది. బర్మింగ్‌హామ్‌లో జరిగిన గత కామన్వెల్త్‌లో భారత్ 61 పతకాలు నెగ్గితే అందులో 25 ఈ నాలుగు క్రీడల్లోనే రావడం విశేషం. ఈ లోటును పూడ్చే బాధ్యతను అథ్లెటిక్స్, బాక్సింగ్, వెయిట్‌లిఫ్టింగ్ మోయనున్నా యి. అథ్లెటిక్స్‌లో 22 పతక ఈవెంట్లలో 32 మంది సభ్యులతో కూడిన అతిపెద్ద బృందాన్ని భారత్ బరిలోకి దింపుతోంది. డబుల్ ఒలింపిక్ మెడలిస్ట్, స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రాపై అందరి ఫోకస్ ఉంది. రోమ్ డైమండ్ లీగ్‌లో 92.62 మీటర్ల త్రోతో అగ్రస్థానంలో నిలిచిన శ్రీలంకకు చెందిన రమేష్ తరంగ, ఒలింపిక్ చాంపియన్ పాకిస్థాన్ అర్షద్ నదీమ్ నుంచి అతడికి సవాల్ ఎదురవనుంది. హైజంపర్ సర్వేష్ కుశారే, లాంగ్ జంపర్ మురళీ శ్రీశంకర్, ట్రిపుల్ జంపర్ ప్రవీణ్ చిత్రవేల్‌తో పాటు పురుషుల,మహిళల 4ఐ400 మీటర్ల రిలే జట్లపై కూడా అంచనాలున్నాయి.




**బాక్సింగ్‌లో పతకాల వేట**

బాక్సింగ్‌లో టోక్యో ఒలింపిక్ కాంస్య పతక విజేత లవ్లీనా బొర్గోహైన్ (75 కేజీలు) స్వర్ణాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. వరల్డ్ చాంప్ జైస్మిన్ లంబోరియా (57 కేజీలు), ఆసియా చాంపియన్ ప్రీతి పవార్ (54 కేజీలు), సాక్షి చౌదరి (51 కేజీలు), అరుంధతి (70 కేజీలు) కూడా బంగారు పతకాలపై గురి పెట్టారు. అబ్బాయిల్లో నరేందర్ బెర్వాల్ (ం90 కేజీలు), సచిన్ సివాచ్ (60 కేజీలు) బరిలో ఉన్నారు. బర్మింగ్‌హామ్‌లో స్వర్ణం, రజతం గెలిచిన భారత మహిళల, పురుషుల లాన్ బౌల్స్ జట్లు, మూడు పతకాలు గెలిచిన జుడోకాలు ఈసారి కూడా ఆ ప్రదర్శన పునరావృతం చేయాలని భారత్ ఆశిస్తోంది. ఆరు పారా క్రీడల్లోనూ మెరిసి టాప్-5లో స్థానం సంపాదించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

**హ్యాట్రిక్ పై చాను గురి**

భారత్‌కు ఎప్పుడూ పతకాలు తెచ్చిపెట్టే వెయిట్‌లిఫ్టింగ్‌లో ఒలింపిక్ రజత పతక విజేత మీరాబాయి చాను ప్రధాన ఆకర్షణగా నిలిచింది. 31 ఏండ్ల ఈ మణిపూర్ లిఫ్టర్ కామన్వెల్త్ గేమ్స్‌లో హ్యాట్రిక్ స్వర్ణం కోసం ప్రయత్నిస్తోంది. అయితే పలువురు నేషనల్ క్యాంపర్లు డోపింగ్ టెస్టుల్లో విఫలమవడంతో వెయిట్‌లిఫ్టింగ్‌లో భారత్ ఈసారి 11 మందితో మాత్రమే బరిలోకి దిగుతోంది.

**ఆటలు ఇవే..**

గత ఎడిషన్‌లో 19 క్రీడల్లో పోటీలు జరగ్గా.. ఈసారి అథ్లెటిక్స్, స్విమ్మింగ్, ట్రాక్ సైక్లింగ్, వెయిట్‌లిఫ్టింగ్, 3ఐ3 బాస్కెట్‌బాల్, లాన్ బౌల్స్, నెట్‌బాల్, ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్స్, జూడో, బాక్సింగ్‌ను మాత్రమే కామన్వెల్త్ ప్రోగ్రామ్‌లో చేర్చారు. పారా గేమ్స్‌లో అథ్లెటిక్స్, 3ఐ3 బాక్సింగ్, బౌల్స్, ట్రాక్ సైక్లింగ్, స్విమ్మింగ్, పవర్‌లిఫ్టింగ్ మాత్రమే ఉన్నాయి

## స్పోర్ట్స్

### సింధు, సేన్ ముందంజ




**చాంగ్జౌ :** జపాన్ ఓపెన్ టైటిల్ గెలిచిన జోష్‌లో ఉన్న స్టార్ షట్లర్ పీవీ సింధు.. చైనా ఓపెన్‌నూ విజయంతో ఆరంభించింది. మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌లో సింధు.. 21-14, 9-21, 21-10తో భారత్‌కే చెందిన యువ షట్లర్ ఉన్నతి హుడాను ఓడించి ప్రిక్వార్టర్స్‌కు చేరుకుంది. పురుషుల సింగిల్స్‌లో లక్ష్యసేన్.. 22-20, 15-21, 21-14తో యుశి టనాక (జపాన్)ను చిత్తుచేశాడు. మరో పోరులో భారత యువ సంచలనం ఆయుష్ శెట్టి.. 21-17, 5-21, 21-17తో ప్రపంచ 11వ ర్యాంకర్ అల్వి ఫర్హాన్ (ఇండోనేషియా)కు షాకిచ్చాడు. మిక్స్‌డ్ డబుల్స్‌లో ధృవ్ కపిల-తనీషా క్రాస్టో జంటతో పాటు మెన్స్ డబుల్స్‌లో అర్జున్-హరిహరన్ జోడీ తొలి రౌండ్‌కే ఇంటిబాట పట్టింది.

### ఇకనైనా గెలుస్తారా.. నేడు భారత్, జింబాబ్వే తొలి టీ20




**హరారే :** పసికూన ఐర్లాండ్‌తో పాటు పటిష్ట ఇంగ్లండ్ చేతిలో చావుదెబ్బలు తిన్న శ్రేయస్ అయ్యర్ సారథ్యంలోని భారత టీ20 జట్టు మరో సవాల్‌కు సిద్ధమైంది. ఈసారి ప్రత్యర్థి జింబాబ్వే. వరుసగా రెండు సిరీస్ ఓటముల తర్వాత పొట్టి ఫార్మాట్‌లో తొలి విజయం కోసం ఎదురుచూస్తున్న టీమిండియా.. జింబాబ్వేతో జరుగబోయే మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా గురువారం తొలి టీ20 ఆడనుంది. నాయకత్వ పగ్గాలు అందుకున్నాక ఇంకా విజయం రుచి చూడని అయ్యర్‌తో పాటు తమ ఆటతీరుతో తీవ్ర విమర్శల పాలవుతున్న జట్టుకూ ఈ సిరీస్ కీలకం కానున్న నేపథ్యంలో మెన్ ఇన్ బ్లూ ఇకనైనా గెలుపుబాట పడుతుందా? అనేది ఆసక్తికరం. మరోవైపు ఇటీవల కాలంలో అగ్రశ్రేణి జట్లకు సైతం షాకిస్తూ పునర్వైభవం దిశగా అడుగులేస్తున్న జింబాబ్వే.. ఐర్లాండ్ మాదిరిగానే భారత్‌కు షాకిచ్చేందుకు ప్రణాళికలను సిద్ధం చేసుకుంటున్నది. గంభీర్ గైర్హాజరీలో ఈ సిరీస్‌కు అయ్యర్ గ్యాంగ్‌కు వీవీఎస్ లక్ష్మణ్ హెడ్‌కోచ్‌గా వ్యవహరించనున్నాడు. గత రెండు సిరీస్‌లలోనూ పవర్ ప్లేలోనే ప్రత్యర్థులకు వికెట్లను సమర్పించుకున్న బ్యాటింగ్ లైనప్‌ను గాడినపెట్టడానికి లక్ష్మణ్ ఎలాంటి ప్రణాళికలు అమలుచేస్తాడనేది ఆసక్తికరం. ఇక ఆటగాళ్ల విషయానికొస్తే అభిషేక్ శర్మతో 'వండర్ కిడ్' వైభవ్ సూర్యవంశీ ఇన్నింగ్స్‌ను ఆరంభించనున్నాడు. ఇషాన్, శ్రేయస్, తిలక్‌తో పాటు మిడిలార్డర్‌లో రింకూ, దూబే ఉండటంతో భారత బ్యాటింగ్ లైనప్ బలంగానే ఉంది. అయితే బ్లెస్సింగ్ ముజరబాని, ఎన్‌గరావ తమ పేస్‌తో భారత బ్యాటర్లను తిప్పలు పెట్టేందుకు సిద్ధమైన వేళ వీరిని టీమిండియా బ్యాటర్లు ఏ మేరకు అడ్డుకుంటారో చూడాలి.



మాధురీ జైన్
జగన్
గందరగోళం
లో
ప్రశాంతత
నెలకొంది

## టైగర్ వర్సెస్ పఠాన్: బాలీవుడ్ మోస్ట్ అవైటెడ్ మల్టీస్టారర్ పూర్తిగా ఆగిపోయినట్టేనా?



భారతీయ చలనచిత్ర పరిశ్రమలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన భారీ యాక్షన్ ఫ్రాంచైజీగా వైఆర్ఎఫ్ స్పై యూనివర్స్ లో భారీ సినిమాలను యష్ రాజ్ ఫిల్మ్స్ నిర్మిస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా బాలీవుడ్ టాప్ సూపర్‌స్టార్స్ షారూఖ్ ఖాన్, సల్మాన్ ఖాన్‌లను ఒకే స్క్రీన్‌పై పూర్తిస్థాయిలో చూపించి.. నెవ్వర్ బిఫోర్ అనిపించేలా సరికొత్త రికార్డులను సృష్టించాలని -టైగర్ వర్సెస్ పఠాన్- అనే భారీ మల్టీస్టారర్ ప్రాజెక్ట్‌ను అనౌన్స్ చేసిన సంగతి తెలిసిందే. పఠాన్ గ్రాండ్ సక్సెస్ అయ్యాక వైఆర్ఎఫ్ ఉత్సాహం ఇది. అయితే గత కొంతకాలంగా ఈ సినిమాకు సంబంధించిన ఎలాంటి అప్‌డేట్స్ లేకపోవడంతో.. అసలు ఈ క్రేజీ ప్రాజెక్ట్ బడ్జెట్ సహా రకరకాల కారణాల వల్ల పూర్తిగా ఆగిపోయినట్టేనా? అనే అనుమానాలు ఇండస్ట్రీ వర్గాల్లో బలంగా వ్యక్తమవుతున్నాయి. వైఆర్ఎఫ్ సంస్థకు ఈ డ్రీమ్ ప్రాజెక్ట్ విషయంలో ఆది నుంచి ఏదో ఒక అడ్డంకి ఎదురవుతూనే ఉంది. ముఖ్యంగా పఠాన్ తర్వాత షారూఖ్ అతిథిగా సల్మాన్ నటించిన టైగర్ 3 ఆశించిన విజయాన్ని సాధించలేదు. ఇటీవలి కాలంలో వైఆర్ఎఫ్ స్పై యూనివర్స్ నుంచి వచ్చిన భారీ బడ్జెట్ చిత్రం -ఆల్ఫా- బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేక తీవ్ర పరాజయాన్ని చవిచూసింది. ఈ వరుస ఫ్లాప్‌ల వల్ల నిర్మాణ సంస్థ ప్రస్తుతం తీవ్రమైన నీరసంలో- ఒత్తిడిలో ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో బ్యాక్-టు-బ్యాక్ పడిన ఈ పంచ్‌ల వల్ల ఖాన్‌లిద్దరినీ కలిపి సినిమా చేసే సాహసం వైఆర్ఎఫ్ ప్రస్తుతానికి చేయలేకపోతోందని బాలీవుడ్ టాక్. ఈ సినిమా పట్టాలెక్కకపోవడానికి ప్రధాన కారణం భారీ బడ్జెట్ - స్టార్ల రెమ్యునరేషన్స్ అని విశ్లేషకులు చెబుతున్నారు. నేటి రోజుల్లో షారూఖ్ ఖాన్, సల్మాన్ ఖాన్ లాంటి అగ్ర స్టార్లు ఒక్కో సినిమాకు కేవలం పారితోషికంగానే దాదాపు 100 కోట్ల రూపాయలకు పైగా డిమాండ్ చేస్తున్నారు. అంతేకాకుండా.. సినిమా లాభాల్లో కూడా భారీగా వాటాలు తీసుకుంటున్నారు. ఇద్దరు బిగ్గెస్ట్ స్టార్ల పారితోషికాలకే భారీ మొత్తాన్ని కేటాయించాల్సి వస్తే..నిర్మాణ సంస్థకు మిగిలేది ఏమీ ఉండదని ఒక అంచనా.

పైగా ఈ ఇద్దరు మాస్ హీరోలను ఒకే ఫ్రేమ్‌లో అంతర్జాతీయ ప్రమాణాలతో చూపించాలంటే కేవలం మేకింగ్ కోసమే 500 కోట్ల రూపాయలకు పైగా బడ్జెట్‌ను కేటాయించాల్సి ఉంటుంది. ఒకవేళ ఇంత భారీ బడ్జెట్‌తో సినిమా తీసినా.. పాన్ ఇండియా స్థాయిలో ఆశించిన మేర భారీ విజయం దక్కకపోతే ఆ పెట్టుబడిని తిరిగి రికవరీ చేయడం అంత సులువైన పని కాదు. ఇటీవలి పరాజయాల నేపథ్యంలో.. మార్కెట్ లెక్కలను బేరీజు వేసుకుంటున్న యష్ రాజ్ ఫిల్మ్స్ అధినేత ఆదిత్య చోప్రా ఇంతటి భారీ పెట్టుబడులు పెట్టేందుకు తీవ్రంగా ఆలోచిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతానికైతే -టైగర్ వర్సెస్ పఠాన్- స్క్రిప్ట్ వర్క్- బడ్జెట్ రీ-వర్క్ దశలోనే ఆగిపోయిందని.. దీనిపై ఎలాంటి కదలికలు లేవని సమాచారం. మరి వైఆర్ఎఫ్ సంస్థ ఈ ప్రాజెక్ట్‌ను బడ్జెట్ తగ్గించి కొద్దిరోజుల తర్వాత మళ్లీ పట్టాలెక్కిస్తుందా? లేక రిస్క్ ఎందుకని శాశ్వతంగా పక్కనబెట్టేస్తుందా? అనేది వేచి చూడాలి. ఏదేమైనా షారూఖ్-సల్మాన్‌ల అసలైన యాక్షన్ బాటిల్‌ను థియేటర్లలో చూడాలనుకున్న సగటు సినిమా అభిమానులకు మాత్రం ఈ న్యూస్ కాస్త నిరాశ కలిగించే విషయమే.



ప్రగ్యా జైస్వాల్
ఇష్టమైన
రంగులో రాత్రి

PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com